స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 170 * హైదరాబాదు 27—6—1963 గురువారము * 4 పేజీలు 7 నయాపైసలు

కాశ్మీరుపై సోవియట్ విధానంలో మార్పులేదు

న్యూఢిల్లీ, జూన్ 26

కాశ్మీర్ భారత యూనియన్ అంతర్భాగమని సోవియట్ యూనియన్ ఈవరకే గుర్తించింది. కాశ్మీర్ పట్ల దాని విధానంలో ఏమాత్రం మార్పులేదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇండియా-పాకిస్తాన్‌లు కాశ్మీరుపై సంప్రదింపుల జరుపడం ఈమధ్య మాస్కోకు ఇఫరుల్లాఖాన్ వెళ్లడంవల్ల సోవియట్ యూనియన్ ఈ వివాదముపై అనుసరిస్తున్న వైఖరిలో మార్పు ఏర్పడవచ్చని కొన్ని పత్రికలలో జరిగిన ప్రచారం నిరాధారమని స్పష్టం చేయబడినది.

రష్యాపై చైనా పత్రిక విమర్శ

హాంగ్‌కాంగ్, జూన్ 26

చైనా భావంలో ప్రచురింపబడే న్యూఈవినింగ్ పోస్టు భారతదేశానికి ఆయుధ సహాయాన్ని ఇవ్వడానికి రష్యా సుముఖముగా ఉండటాన్ని విమర్శించింది. చైనాను ఎదుర్కొనడానికే యునైటెడ్ స్టేట్సునుండి భారతదేశము ఆయుధ సహాయాన్ని పొందుతున్నదని చైనాతో సోదర సంబంధాలున్నాయని చెప్పుకొనే రష్యా ఇండియాకు ఆయుధ సహాయమిచ్చి ప్రపంచానికి ఏ విధముగా సమాధానము చెప్పుకోగలుగుతుందని ప్రశ్నించింది.

విద్యార్థులు పరీక్షల్లో తప్పడానికి కారణాలు

అవాస్తవికమైన తరగతి మార్కులు, ఇంగ్లీషు బోధన యేర్పాట్లు లేమి

నిజామాబాదు అధ్యయన శిబిర ఫలితాలు

[మా ప్రత్యేక విలేఖరి]

నిజామాబాదు, జూన్ 26

18 జూన్ నుండి 22 జూన్ వరకు నిజామాబాదు వద్ద సారంగపూరులో, రాష్ట్రోపాధ్యాయ సంఘము, జిల్లా పరిషద్ సంయుక్తాధ్వర్యమున నిర్వహింపబడిన అధ్యయన శిబిరం 22వ తేదీన ముగిసింది. శిబిర పరిశోధనా ఫలితము లీవిధముగా తెలుపబడ్డవి.

[1] ఇంగ్లీషు, విజ్ఞాన శాస్త్రము, మెలిమెంటరీ ఆప్షనల్ గణితము వంటి బోధనా విషయములో 9, 10 తరగతులందు అర్హతను మించి మార్కులు వేయడం. [2] హెచ్. ఎస్. సి. పరీక్షలో 79 శాతము ఇంగ్లీషులో తప్పిన వారు. ఈ విద్యార్థులు 9, 10 తరగతులలో యితర విషయములలో 7 నుండి 12 శాతము మాత్రమే తప్పిపోయిరి. [3] 9వ తరగతిలో 100 శాతము 10వ తరగతిలో 98 శాతము ఉత్తీర్ణులగు చుండగా హెచ్. ఎస్. సి. సగటు ఉత్తీర్ణ శాతము 35 మాత్రమే. [4] ఇంగ్లీషునుమినహాయించి హెచ్. ఎస్. సి. లో ఉత్తీర్ణ శాతము 68 ఉన్నది. దీనిని బట్టి ఇంగ్లీషు తీవ్ర అవరోధముగా ఉన్నదని తేల్పబడినది. [5] 9, 10 తరగతులకు ఉపాధ్యాయులు ఇంగ్లీషు, గణితము, సైన్సు, ఆప్షనల్ లెక్కల ట్యూషనులు ఎక్కువగా తీసుకొనుచున్నటులను, ఎక్కువ ఇంగ్లీషు ట్యూషన్‌లకు గిరాకీ ఉన్నటులను ఏప్రిల్‌లో జారీచేయబడిన క్యాంపులై రెక్టరు ప్రశ్నావళికి వచ్చిన సమాధానములను బట్టి కనుగొన బడినది. యీ ప్రయివేటు ట్యూషన్‌ల అనర్థ ఫలితము లేవనగా, ఉపాధ్యాయులలో గ్రూపు విభేదాలు, ప్రయివేటు ట్యూషన్‌లు తీసుకొనుచున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక అభిమానము పాఠశాల అంతరంగిక వ్యవహారాలు రచ్చకెక్కడం యిత్యాది ఈ ట్యూషనులను అరికట్టుటకు తరగతిలో వెనుకబడిన పిల్లలకు పాఠశాలలలోనే ప్రధానోపాధ్యాయుడు, పాలనాధికారులు ప్రత్యేక తరగతులు యేర్పాటు చేయడము క్యాంపు సూచించింది. ఇతర పరిశోధనా ఫలితము లేవనగా 85వ శాతం పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత, పాఠశాలలలో అత్యధికము బోధనా సామగ్రి కాని ఫర్నీచర్ కాని లేక పోవడం, హెచ్. యస్. క్లాసులో ఇంగ్లీషు బోధనకు 80 శాతమునకు మాత్రమే శిక్షణ పొందిన పట్టభద్రులుండటం, 20 శాతానికి గణిత బోధనోపాధ్యాయులు మరియు శాస్త్ర బోధనోపాధ్యాయులు, 30వ శాతానికి మాత్రమే చరిత్ర, భూగోళ బోధనోపాధ్యాయులు, 20వ శాతానికి ఆప్షనల్ గణిత బోధనోపాధ్యాయులున్నారని వెల్లడియైనది. 9, 10 తరగతులలో అర్హులైన ఉపాధ్యాయులు లేక పోవడం తీవ్రమైనలోపం. తక్కువ జీతాలు, గృహ ఆర్థిక పరిస్థితుల వల్ల వృత్తియందు శ్రద్ధ చూపక పోవడం, ప్రమోషనుల కొరకు తల్లిదండ్రుల ఒత్తిడి ఉపాధ్యాయులు ఆఫీసు పనులకు నియమింప బడడం మొదలైనవి విద్యా ప్రమాణాలు తీడించుటకు మరి కొన్ని కారణములుగా అంచనా వేయబడినది. క్యాంపు డైరెక్టరుగా శ్రీ వి. పి. రాఘవాచారి, పరిశోధనా నిర్వాహకులుగా ప్రొఫెసర్ వేదాంతాచారి, శ్రీ యస్. కృష్ణారావు సమగ్ర నివేదికను తయారు చేశారు. శ్రీ రామచంద్ర సింగ్, శ్రీ జె. కొండలరావు, శ్రీ జి. యస్. దేశికాచారి జిల్లా ఉపాధ్యాయుల తరఫున అంతిమ సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు.

పాకిస్తాన్‌లో "లావణ్యదేవత" క్రిస్టియన్ కీలర్ ఆరాధకులు

ఢాకా, జూన్ 26

"లావణ్యదేవతగా" ఖండాంతర ఖ్యాతిని పుంజుకుంటున్న మిస్ క్రిస్టియన్ కీలర్ ను [ప్రోమూమో తదితరులప్రణయరాణి] పాకిస్తాన్ జాతీయఅసెంబ్లీ సభ్యులు కొందరు ఆరాధిస్తున్నారట. వారు ఆమె దర్శనానికై తహతహలాడుతున్నట్లు తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌కు క్రిస్టియన్ కీలర్ ను ఆహ్వానిస్తూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాలని ప్రతిపక్ష సభ్యుడొకడు సభానాయకునికి అసెంబ్లీలో సూచించారు. తద్వారా ఆ "లావణ్యదేవత"ను దర్శించే మహావకాశం అసెంబ్లీ సభ్యులకు, ప్రజలకూ లభించగలదన్నారు.

జర్మన్ చేపల నౌక మునిగి 27 మంది మృతి

కోపెన్‌హేగన్, జూన్ 26

జర్మన్ ట్రాలర్ నౌక మున్‌చెన్ అనునది నిన్న పశ్చిమ గ్రీన్‌లాండ్ తీరంలో మునిగిపోయిన ప్రమాదమందు 42 మంది నావికుల్లో 27 మంది చనిపోయారు.

చేపలు పట్టేందుకు ఈ నౌక సముద్రంలోకివెళ్ళి తుఫానులో చిక్కుకొని మునిగిపోయింది.

రచయితలు, ఆలోచనాపరుల సదస్సు

కలకత్తా, జూన్ 26

వారము రోజులపాటు జరిగే భారతీయ రచయితలు మరియు ఆలోచనాపరుల సదస్సుకు జులై 1వ తేదీన ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవము చేస్తారు. ఈ సదస్సుకు మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మిపండిత్ కేంద్ర ఆరోగ్యమంత్రిణి డా॥ సుశీలా నయ్యర్, బిహారుగవర్నరు ఎం. అనంతశయనం అయ్యంగారు, కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి ఆహ్వానింపబడుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డికి ఢిల్లీ నాయకుల్లో వ్యతిరేకు లెవరూ లేరని శ్రీ నెహ్రూ

హైదరాబాదు, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ నాయకత్వ పదవిలో శ్రీ సంజీవరెడ్డి కొనసాగడానికి తాను గాని ఢిల్లీలో మరెవరైనాగాని వ్యతిరేకంగా ఉన్నారను కోడము తనకు తెలిసినంత వరకూ పూర్తిగా పొరబాటని ప్రధాని శ్రీ నెహ్రూ తన పహల్గాం విశ్రాంతి కేంద్రం నుండి ఇక్కడి ఒక శాసన సభ్యునికి వ్రాసిన లేఖలో స్పష్టపరిచారు.

ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖ జూన్ 21వ తారీఖు కలది.

శ్రీ సంజీవరెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతుండడం తనకు విచారం కలిగిస్తున్నట్లు కూడా శ్రీ నెహ్రూ ఆ లేఖలో వ్రాశారు. శ్రీ సంజీవరెడ్డి తాను అలంకరించిన ఉన్నత పదవిలో విజయవంతంగానే కృషిచేశారని భావిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి గవర్నర్ పదవి ఇవ్వజూపిన ప్రశ్నే లేదని కూడా శ్రీ నెహ్రూ తన లేఖలో వెల్లడించారు.

ఆర్. కె. నెహ్రూతో యు. ఎస్. రాయబారి సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 26

విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రధానకార్యదర్శి ఆర్. కె. నెహ్రూను యు. ఎస్. రాయబారి జె. కె. గాల్‌బ్రైత్ నేడుకలిశారు. లావోసు రాయబారి కామన్‌వెల్తు వ్యవహారాల కార్యదర్శి వై. డి. గుండేవియాను కలిశారు. లావోస్ యుద్ధరంగ తాజాపరిస్థితిని వీరు వివరించినటుల భావింపబడుతున్నది.

జర్మన్ పునరేకీకరణ తథ్యం: కెన్నడీ

బెర్లిన్, జూన్ 26

తూర్పు యూరప్ ఇంకనూ మార్పును వాంఛించడంలేదనీ ప్రెసిడెంట్ కెన్నడీ బెర్లిన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులనుద్దేశించిచెప్పారు. పశ్చిమ రాజ్యాల సమైక్యతకోసము నిరంతర కృషి సల్పాలని ఉద్బోధించారు. జర్మనీపునరేకీకరణ, యూరోప్ పునర్నిర్మాణం అంత సులభంకాదని అన్నారాయన. అయితే పునరేకీకరణ కాగలదన్న విశ్వాసం తనకు ఉన్నదని చెప్పారు.

చైనీయుల చేతుల్లో యమ యాతనలుపడ్డ భారతఖైదీలు

పూర్తిగా జెనీవా సాంప్రదాయాల ఉల్లంఘన

న్యూఢిల్లీ, జూన్ 26

భారత యుద్ధ ఖైదీలపట్ల చైనా ప్రభుత్వము చాలాక్రూరముగా ప్రవర్తించినదని, యుద్ధ ఖైదీలపట్ల జెనీవా సాంప్రదాయాల ననుసరించి పాటించవలసిన విధులనుగూడా ఉల్లంఘించినదని తెలుపబడుతున్నది.

స్వదేశానికి తిరిగి వచ్చిన భారత యుద్ధఖయిదీలవల్ల వారు చైనాప్రభుత్వము చేతుల్లో ఎట్టి ఇబ్బందుల పడ్డది వారి అనుభవాలు ఎట్టివో ఇప్పుడు పూర్తి వివరాలు లభించాయి. చైనా మొత్తము 3211 మంది భారతయుద్ధ ఖయిదీల అప్పగించింది. పట్టుబడిన భారత సైనికులవద్ద చైనా అధికారులు బెదరించి అదనపుసమాచారాన్ని లాగారు. యుద్ధఖయిదీల శిబిరాల నాయకుల ఖయిదీల ద్వారా ఎన్నిక జరిపించకుండా స్వయముగా నామినేట్ చేశారు. యుద్ధరంగపు అదురుపాటు మరియు మరణ భయాన్ని కల్పించి భారతఖయిదీల మార్చవచ్చని చైనా నాయకులు ఆశించారు చైనా కమ్యూనిస్టు పుస్తకాలు కరపత్రాలు పటముల సరఫరాచేసి నిర్బంధముగా రోజుకు రెండు గంటలు చదివించారు. ఫిలిం ప్రదర్శనలు ఉపన్యాసాలుచర్చాగోష్ఠులని ఏర్పాటుచేసి తమకుతొంగని ఎదురు తిరిగే తత్వముగల ఖయిదీల అధికముగా పీడించేవారు. గడ్డకట్టుకొని పోయే అతి శీతలముగా ఉన్ననదిని ఒడ్డుకు తీసుకొని వెళ్ళి అందు త్రోసి చంపుతామని బెదిరించేవారు.

భారత ప్రభుత్వం అమెరికన్ పెట్టుబడిదారుల చేతుల్లో కీలుబొమ్మ అని భారతదేశం కావాలని చైనాపైదాడికి దిగిందని చైనా వారు చెప్పేవారు. ఐదవ నెంబరు శిబిరంలో ఒక దుబాసి ప్రధాని నెహ్రూను తూలనాడగా ఒక భారత యుద్ధఖైదీ ఆతని చెంపపై కొట్టాడు. ఆతని క్యాంపు కమాండర్ పిలచి పలుమార్లు తప్పు అంగీకరించమని బెదిరించాడు. పట్టుబడిన భారత సైనిక అధికారుల బ్యాడ్జీల తొలగించడమేకాక భారత ఖైదీలను తమ అధికార్లకు నమస్కరించనివ్వలేదు. భారత సైనికాధికార్ల గౌరవించక వారితో కట్టెలు కొట్టించడం తమ క్యాంపుల శుభ్రం చేయించడం రేషన్ తెచ్చుకోవడం లాంటి పనుల చేయించారు. ఇవన్నీ జెనీవా సాంప్రదాయాలకు విరుద్ధమే జెనీవా సాంప్రదాయాల చైనా అధికార్ల గుర్తుకు తేగా వానిని పాటించవలసిన అగత్యం తమకు లేదని చెప్పేవారట.

భారత సేనియరు సైనికాధికారి బ్రిగేడిర్ జె. పి. దాల్వినికి అతిశీతలమైన చిన్న గదిలో ఒంటరిగా ఐదు నెలలపాటు ఉంచారట. రేడియో వెకింగ్ ప్రాడ్‌కాస్టులను మాత్రమే వినిపించేవారట. చైనా కమ్యూనిస్టు సాహిత్యం తప్ప మరేదీ ఇవ్వలేదట. ఉడకబెట్టిన బియ్యం, ఉప్పు, కెడిపోయిన కూరగాయలు, ఎప్పుడో ఒకప్పుడు మాంసం ఇచ్చేవారట. పాలు, పంచదార, గుడ్లు అసేవి అసలే ఇవ్వలేదు. భారత సైనికాధికార్లను జూనియరు కమిషనుడు ఆఫీసర్లను మిగతా ఖైదీల నుండి వేరుచేసి ఉంచారట. ఈ అధికార్ల కొనకు వ్యాధిగస్తులైన జవాన్లను గూడా చూడనివ్వలేదట.

ఇండియా సైనికశక్తి హెచ్చింపు కృషి

డా॥ సుబాండ్రియో అభిప్రాయం

కరాచీ, జూన్ 26

చైనా ముప్పును ఎదుర్కొనడానికి భారత దేశము సైనికముగా ఆయత్తమవుతుండటముపై ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాండ్రియోను పత్రికా ప్రతినిధులు చర్చకు లాగదలవగా సుబాండ్రియో అందుకు సమ్మతించలేదు. భారతదేశము సైనికముగా ఆయత్తమవుతుండటం పరిమిత లక్ష్యంతోనేనని అది చైనాతోతనకు ఏర్పడిన ఇబ్బందుల పరిష్కారానికేనని వివరించారు.

ఇతర దేశాలవ్యవహారాలపై వ్యాఖ్యానించడము సరికాదని అవి స్వతంత్ర దేశాలని డాక్టరు సుబాండ్రియో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

కాశ్మీర్ మధ్యవర్తిగా డీన్ రస్క్

పాకిస్తాన్‌కు అన్యాయం జరుగుతుందని సర్దార్ బహదూర్ ఖాన్

కరాచీ, జూన్ 26

ఆంగ్లో-అమెరికన్ వర్గం కాశ్మీరు విషయములో ప్రతిపాదించే మధ్యవర్తి ఎవరయినప్పటికీపరే పాకిస్తాన్ కు ప్రమాదమేనని పాక్ జాతీయ శాసన సభ ప్రతిపక్ష నాయకుడు సర్దార్ బహదూర్ ఖాన్ నిన్న అన్నాడు.

క్వెట్టాలో ఆతడు విలేఖరులతో ముచ్చటిస్తూ ఆంగ్లో అమెరికన్ వర్గం ప్రభావంలో ఉండే మధ్యవర్తి ఎవరయినాకానీ పాకిస్తాన్‌కు అన్యాయం చేస్తాడని అభిప్రాయం వెల్లడించాడు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మధ్యవర్తిగా అమెరికా స్టేట్ సెక్రెటరీ డీన్‌రస్క్‌ను నియమించే సూచనలున్నాయని బహదూర్ ఖాన్ పేర్కొన్నాడు. కాశ్మీరు విభజన ప్రతిపాదకుల్లో డీన్‌రస్క్ ఒకరు. కాశ్మీరు విభజన రేఖగా యుద్ధ విరమణ రేఖ నాతడు ప్రతిపాదించాడని ప్రజలు మరువరాదని కూడ బహదూర్‌ఖాన్ అన్నాడు.

కేంద్ర నాయకులతో కేరళ ముఖ్యమంత్రి సంప్రదింపులు

న్యూఢిల్లీ, జూన్ 26

కేరళ ముఖ్యమంత్రి ఆర్. శంకర్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి, రవాణా కమ్యూనికేషన్ల మంత్రి జగజీవన్‌రామ్‌ల కలిసి సంప్రదించారు.

శ్రీ శంకర్ గతరాత్రి ఇక్కడికి రెండు రోజుల మకాంపై వచ్చారు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము ప్రభుత్వ మరియు పరిపాలనా వ్యవహారాల కేంద్ర నాయకులతో చర్చించడానికి వచ్చామన్నారు. కొన్ని అవినీతి ఆరోపణలపై విచారణ జరుపాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు పి. కె. గోవిందనాయర్ ప్రవర్తనపై తాము కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించామని శ్రీ శంకర్ తెలిపారు.

కాంగ్రెసు వ్యవస్థా వ్యవహారాల విచారించే ముఖ్యులలో ఒకరగు శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రస్తుతం నైనితాల్‌లో ఉన్నారు. బహుశః కేరళ ముఖ్యమంత్రి రేపు నైనితాల్ వెళ్ళి తమ రాష్ట్రానికి బయలుదేరగలరని భావించబడుతున్నది. ....—

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

న్యూఢిల్లీ, జూన్ 26

కేంద్ర ప్రభుత్వము పెట్టిన షరతులను పూర్తిగా ఆమోదించినందున కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజికి వాయిదా వ్యాపారము కొనసాగించేందుకు అనుమతి ఇవ్వబడిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ (ఆర్థిక వ్యవహారాలశాఖ) యీవాళోక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఇవే షరతులపై వాయిదా వ్యాపారము కొనసాగించేందుకు బొంబాయి, మద్రాసు, అహమదాబాదు, ఢిల్లీ, ఇండోర్ స్టాకు ఎక్స్ఛేంజీలకు ఇదివరకే అనుమతి ముంజూరు చేయబడింది.

తక్కువ ఖర్చుతో అత్యధిక సౌకర్యంకల భవనాలు

జాతీయభవనాల సంస్థచే నూతన ప్రమాణాలు

న్యూఢిల్లీ, జూన్ 26

కేంద్రప్రభుత్వనిర్మాణాలు, గృహనిర్మాణము, పునరావాస కల్పన మంత్రిత్వశాఖకు చెందిన జాతీయ భవనాల సంస్థ భవనాలపై ఖర్చు కనిష్టపు మేరకు తగ్గించడానికీ, అత్యధిక సౌకర్యముతో భవనాల నిర్మాణానికి ఉపయోగపడే కొత్త ప్రమాణాలను రూపొందించింది.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు సంఘాలు పాఠశాలా భవనాలు, ఆరోగ్య కేంద్రాల తాలూకు భవనాల నిర్మాణం నిమిత్తం రూపొందించిన ఈ కొత్త ప్రమాణాలు ఖర్చుతగ్గించే విషయంలో ఇంజనీర్లకు, వాస్తుశాస్త్రజ్ఞులకు మార్గదర్శకంగా ఉంటాయి.

విద్యావేత్తలు, ఇంజనీర్లు, వాస్తుశాస్త్రజ్ఞులతోకూడిన పాఠశాలా భవన నిర్మాణ వ్యవహారాల సంఘం ఉన్నత సెకండరీ పాఠశాలా భవనాలను 960 మంది విద్యార్థులను చేర్చుకోడానికి వీలుగా నిర్మించాలనీ, ఒక్కొక్కటి 40 మంది విద్యార్థులు కూర్చోడానికి అనువుగా గదులు నిర్మించాలనీ, 600 చదరపు గజాల విస్తీర్ణంగల గ్రంథాలయానికీ, మొత్తం విద్యార్థులలో కనీసము సగంమంది పట్టే సమావేశ మందిరానికీ అవకాశం కల్పించాలనీ సిఫార్సు చేసింది.

కొత్తగా అక్షరాస్యులైన వారికి పుస్తకాలు

అదనపు బహుమతులు

న్యూఢిల్లీ, జూన్ 26

జనరంజక సాహిత్య ప్రోత్సాహక పథకం క్రింద కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నిర్వహించిన అష్టమ పోటీలో బహుమతులు పొందిన నలుగురు రచయితలకు అదనముగా రూ 500లు విలువయిన మరో నాల్గు బహుమతులు యీవాళ ప్రకటించబడ్డాయి. ఈ అదనపు బహుమతులు పొందిన వారిపేర్లూ వారు రచించిన పుస్తకాల పేర్లూ ఇవి:

1. స్వామిమహామాన్ "మదరా చెన్నా" కన్నడం, 2 శ్రీ కె. కె. శ్రీవాత్సవ "పరమాణుశక్తి" హిందీ, 3 డా॥ కృష్ణబహదూర్ "చంద్రమాకీ యాత్రి" హిందీ, 4 శ్రీ వసంత్ నీలకంఠగాడ్రే "డిపూర్" మరాఠీ.

ఈ పథకంక్రింద పదవపోటీకి పుస్తకాలు పంపేందుకు గడువు 1963 జూన్ 30, చిరునామా యిది: విద్యా వ్యవహారాలసహాయసలహాదారు (ఎస్. డబ్లు. 2) కేంద్ర విద్యామంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ-1.

మలగాసీ స్వాతంత్ర్యదినోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 26

మలగాసీ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భములో ఆ దేశపు అధ్యక్షునకు రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ శుభాకాంక్షల సందేశాన్ని పంపారు.

"మీ దేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలోమీకు, మీద్వారా మలగాసీ ప్రభుత్వం, ప్రజలకు నాయొక్కయు భారతప్రభుత్వం, ప్రజల యొక్కయు శుభాకాంక్షలను అందజేయటానికి సంతోషపడుతున్నాను".

బెల్జియం సైనిక విమానం కూలి 39 మంది మృతి

జెట్‌మోల్డు, జూన్ 26

ఇక్కడికి సమీపంలో బెల్జియం సైనిక రవాణా విమానంకూలి అందుగల 47 మందిలో 39 మంది చనిపోయారు.

ఈ విమానంలో 47 మంది పారాట్రూపర్లు, విమాన సిబ్బంది కలరు. ఎనమిది మంది పారాచూట్‌లు లేకుండానే విమానం నుండి క్రిందకు దుమికారు. వీరిలో ఒకరికి కాళ్ళు విరిగాయట.

పాఠశాలలోని రేడియో అపహరణ

మహబూబునగరం, జూన్ 26

స్థానిక మాడల్ బేసిక్ స్కూలులో ఈమధ్య ఒకగదిలో తాళంవేయబడిన రేడియోను ఎవరో దొంగిలించారని తెలిసినది. ఇంతవరకు జాడ తెలియలేదు. దాదాపు ఐదువందల రూపాయల వెలగల ఈ రేడియో ఆచోకిని గూర్చి తెలుసుకొనుటకయి ప్రధాన ఉపాధ్యాయులవారు తగిన చర్యలు గైకొనుచున్నారు.

[మా.వి.]

శ్రీ సంజీవయ్యతో శ్రీ శంకర్ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 26

కేరళముంత్రి శ్రీ ఆర్. శంకర్ గతరాత్రి ఇక్కడికి వచ్చారు.

నేడాయన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యతో అరగంటసేపు మాట్లాడారు. కేరళ ముఖ్యమంత్రిపై ఆరోపణలను విచారణకు పెట్టాలన్న కె.పి.సి.సి. అధ్యక్షుని అభ్యర్థనను గురించి ఇరువురూ చర్చించుకున్నట్లుతెలుస్తున్నది.

మైసూర్-బిహార్‌లలో రెండు సైనిక పాఠశాలలు యేర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 26

మైసూరు రాష్ట్రములో బీజాపూరులోను, బీహారు రాష్ట్రములో తిరైయాలోను సైనికపాఠశాలలు రెంటిని కొత్తగా తెరవ నున్నారు.

సైనిక పాఠశాలలు అన్నవిజాలుర రెసిడెన్షియల్ పాఠశాలలు జాతీయ రక్షణ పరిషత్తు మొదలైన వాటిలో ప్రవేశించటానికిగాను బాలురను తయారు చేయటానికై వారికి ఈ పాఠశాలలలో సైనిక విషయాలకు ప్రాముఖ్యమిస్తూ పట్టికు స్కూళ్ళ పద్ధతిన విద్య నేర్పుతారు.

పంజాబ్, రాజస్తాన్, గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు రాష్ట్రములలో మొత్తము 11 పాఠశాలలు ప్రస్తుతం పని చేస్తున్నాయి. అస్సాం, ఉత్తర ప్రదేశ్‌లోగూడా సైనిక పాఠశాలలను యేర్పాటు చేయాలని తలుస్తున్నారు.

సైనిక పాఠశాలల సంఘమన్న రిజిస్టర్డు సంస్థ. ఈ సైనిక పాఠశాలలను యేర్పాటుచేసి నిర్వహిస్తుంది. ప్రతి పాఠశాలలోనుప్రిన్సిపాల్, రిజిస్ట్రార్, హెడ్‌మాస్టరు పదవులను నిర్వహించటానికి రక్షణ మంత్రిత్వశాఖ సేన ఆఫీసర్లను పంపుతుంది. భూసైన్యంలో జూనియరు కమిషన్‌డు ఆఫీసర్లు, ఆదర్ రాంక్సు వారి పిల్లల కొరకు, నౌకాదళం, విమానదళంలోని వాటికి సమానమైన రాంకులలోని వారి పిల్లల కొరకు రక్షణ మంత్రిత్వశాఖస్కాలర్‌షిప్ పథకాన్నొకదాన్నిగూడా నిర్వహిస్తుంది.

అత్యవసర ప్రమాదాల భీమా పథకం

వచ్చే మూడు మాసాలకు సవరించిన ప్రీమియం రేట్లు

న్యూఢిల్లీ, జూన్ 26

అత్యవసర ప్రమాదాల (సరుకుల) భీమాపథకం, అత్యవసర ప్రమాదాల (ఫ్యాక్టరీల) భీమా పథకాల క్రింద 1963 జులై 1తో ప్రారంభమయ్యే సాంవత్సరిక పాదానికి ప్రీమియం రేట్లను సవరించారు.

భీమాచేయబడిన సరుకు విలువలో ప్రతి వందరూపాయలూ లేదా అందులో భాగానికీ అత్యవసర ప్రమాదాల (సరుకుల) భీమా పథకం క్రింద ప్రీమియం రేటు 7న్నర న. పైసలు అత్యవసర ప్రమాదాల (ఫ్యాక్టరీల) భీమాపథకం క్రింద ప్రీమియం రేటు 11 1/2 పైసలు.

ఇంతకుముందు రెండుపాదాలకూ ప్రీమియం రేట్లివి: భీమా విలువలో ప్రతి వంద రూపాయలకూ లేదా అందులో భాగానికీ మొదటి పాదం సరుకులు 15 న. పై. ఫ్యాక్టరీలు 25 న. పై. రెండవ పాదం సరుకులు 10 న. పై. ఫ్యాక్టరీలు 15 న పై.

కళాశాల విద్యార్థిని మానాపహరణ కేసు

సిద్దిపేట మున్సిఫ్ మేజిస్ట్రేటుచే విచారణ

మెదకు, జూన్ 26

కళాశాల విద్యార్థిని మానాపహరణ కేసును ఐ.పి.సి. సెక్షన్ 354 అనుసరించి సిద్దిపేట మున్సిఫ్ మెజిస్ట్రేటు విచారిస్తున్నారు. ఈ కేసులో శ్రీధర్‌రావు అనునాతను నిందితునిగా పేర్కొనబడుతున్నాడు.

ఈ విద్యార్థిని కళాశాలనుండివెళ్ళిన తర్వాత నిందితుడు చెరచినాడని ప్రాసిక్యూషన్ కథనం. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, లెక్చరర్లు సూర్యనారాయణ, శర్మగారలు మరో ఇద్దరు కళాశాల విద్యార్థినులు ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫు సాక్షులుగా ఉన్నారు.

జమిస్తాపూర్ ప్రభుత్వోన్నతపాఠశాల

జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణాతరగతుల ప్రారంభం

హైదరాబాద్, జూన్ 26

జమిస్తాన్‌పూర్ ప్రభుత్వోన్నతపాఠశాలలో జూన్ 28న ఉదయం 9-30 గంటలకు జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణాతరగతుల ప్రారంభోత్సవం జరుగును. రాష్ట్ర పోలీసు లా అండ్ ఆర్డర్ డిప్యూటీ కమిషనరు శ్రీ టి. పొన్నయ్యగారు తరగతులను ప్రారంభించెదరు.

కార్వార్‌లో చేపల రేవు నిర్మాణం

కార్వారు, జూన్ 26

ఇండియా నార్వేజియన్ మత్స్య పరిశ్రమాభివృద్ధి పథకము క్రింద రు. 14.45 లక్షల ఖర్చుతో చేపలరేవు కార్వారువద్ద నిర్మించబడుతుంది.

ఈ రేవు నిర్మాణానికై భూమిని సమంచేయడం, కొండల పగులగొట్టడం ప్రారంభమైంది. అనతికాలంలో రేవు నిర్మాణం ప్రారంభం కాగలదు.

ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపన ఖర్చు

పారిశ్రామికాభ్యున్నతి చెందిన దేశాలే అధికభాగంభరించాలని బడ్జెట్ సంఘ తీర్మానం

న్యూయార్కు, జూన్ 26

ఐక్యరాజ్య సమితి శాంతి స్థాపన కృషికి అయ్యేఖర్చుల్ని అధికభాగం పారిశ్రామికాభ్యున్నతి పొందిన దేశాలు భరించాలని నిన్న సమితి సర్వప్రతినిధిసభ బడ్జెట్ సంఘం నిర్ణయించింది,

ఈ నిర్ణయానికి సంబంధించిన తీర్మానానికి అనుగుణముగా 91 ఓట్లు వ్యతిరేకంగా 13 ఓట్లు వచ్చాయి. మూడు రాజ్యాలు ఓటింగ్‌లో పాల్గొలేదు. శాంతిస్థాపన చర్యలకయ్యేఖర్చు భరించడం అందరిబాధ్యత అని ఆరాజ్యాలు భావిస్తున్నాయి.

సర్వప్రతినిధి సభ బడ్జెట్ సంఘం ఆరువారాలు చర్చ జరిపింది. అనంతరం రాజీ తీర్మానం తయారు చేయబడింది. కాంగోలో ఐక్యరాజ్య సమితి ఖర్చు ముఖ్యముగా సమితి ఆర్థికస్థితిని అస్తవ్యస్తం చేసింది. కాంగోలో సమితి చర్యలకై 33 మిలియన్ డాలర్లు ఖర్చయింది.

ఎన్.సి.సి. ఆఫీసర్ల సైనిక విన్యాసం

జనరల్ చౌదరిచే వందన స్వీకారం

న్యూఢిల్లీ, జూన్ 25

ఈనెల 29న కాన్పూర్‌లోని (నాగ్‌పూరు సమీపంలో) ఎన్ సి సి. ఆఫీసర్ల (జాతీయవిద్యార్థి సైనికదళ ఆఫీసర్లు) శిక్షణ పాఠశాలలో జరిగే వీడ్కోలు విన్యాసం వద్ద భూసైన్యాధిపతి జనరల్ జె.ఎన్. చౌదరి వందను స్వీకరిస్తారు. 350మందికి పైగా ఆఫీసరు కేడెట్లు ఆ విన్యాసంలో పాల్గొంటారు. సీనియరు డివిజను (ఎన్.సి.సి.), సీనియరు డివిజను (ఎన్.సి.సి. రైఫిల్సు)కు గాను 12 వారాలపాటు యిచ్చే ప్రీ-కమిషను శిక్షణ దీంతో పూర్తవుతుంది.

ఎన్.సి.సి.లో ఆఫీసర్లుగా ఎన్నికైన పాఠశాల ఉపాధ్యాయులు కాలేజి ప్రొఫెసర్లకు ఈ ప్రీకమిషన్ శిక్షణ యిస్తారు. ఈ శిక్షణ అనంతరం వారికి ఎన్.సి.సి.లో ఆఫీసరు హోదా మంజూరు చేస్తారు. ఆ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు తమ పాఠశాలలు కాలేజీలకు వెళ్ళి అక్కడి ఎన్.సి.సి. యూనిట్లకు శిక్షణ యిస్తారు.

గుజరాత్ ప్రాంతాల్లో పశుగ్రాసం కొరత

అహ్మదాబాద్, జూన్ 26

గుజరాత్‌లో వర్షాభావంతో ప్రజలు బాధపడుతున్న ప్రాంతాలకు ప్రభుత్వం మూడు లక్షల టన్నుల పశుగ్రాసాన్ని పంపడానికి ఏర్పాట్లుచేసింది. సౌరాష్ట్ర ప్రాంతంలో 62-63 సంవత్సరానికి పశుగ్రాసం నిల్వచేసి ఉంచబడింది.

అవసరానికి ఆదుకోడానికయి సూరత్‌జిల్లా నుండి 2న్నర లక్షల మణుగుల పశుగ్రాసాన్ని తెప్పించే ఏర్పాట్లుకూడా చేయబడ్డాయి,

పశ్చిమరైల్వేవారు ప్రత్యేకరైళ్లను నడిపి ఈ పశుగ్రాసాన్ని చేరవేస్తారు.

ఫిలిప్పైన్స్‌తో అంతర్జాతీయ టెలెక్స్ సర్వీసు

బొంబాయి, జూన్ 26

ఇండియా - ఫిలిప్పైన్స్‌లమధ్య అంతర్జాతీయ టెలెక్స్ సర్వీసు ఛార్జీలను బొంబాయిలోని విదేశ కమ్యూనికేషన్ల శాఖ డైరెక్టర్ జనరలు ప్రకటించారు. ఆ ఛార్జీలివి: మొదటి మూడునిముషాలకూ లేదా అందులో భాగానికి రూ 42 లు ఆ తరువాత ప్రతి నిముషానికీ లేదా అందులో భాగానికి రూ 14 లు. 8పోర్టురునుము 4 రూపాయలు. ఈ ఛార్జీలు 1963 జూలై 1 వ తేదీనుంచి అమలులోకి వస్తాయి.

నెర్విటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకున్నూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔన్సుల సీసా రు. 5-75

పోస్టేజి రు. 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2.

నేటి రాత్రి

అదనముగా చేర్చబడిన వాటితో

క్రొత్త ప్రింటు

కె. ఆసిఫ్స్ ఉత్తమ సాంఘిక చిత్రం

మొగలేఆజం

తా: దిలీప్ కుమార్, మధుబాల, పృథ్వీరాజ్.

అంజలి

(డీలక్స్ థియేటర్) సికింద్రాబాద్

ఆటలు : 2-30, 6-15, 9-30.

స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.

13 వ వారం!

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

(ఈస్టుమన్ కలర్)

బసంత్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

2-00, 6-00 9-45 6-00, 9-45

—ఛమ్రియా రిలీజ్.

శోభకృత్ సం॥ ఆషాఢ శు॥ షష్ఠి ప 11-38 పూ॥ ఫ సా 5-36 రా ప 1-28 మొ: 8-13 వరకు (శాలివాహన శకము: 6-4-1885) 27-6-1963 గురు వారము

"తను నెఱిఁగిన నవ్యక్తము చనపునఁ బోఁడాత్ముఁ డజర శాశ్వత విగతాంజన విమలాచ్యుత పదముం గని యక్షరుఁ డగు నిజ ప్రకాశ స్థితతన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 జూన్ 1963

గురు వారము

రాష్ట్రపతి స్వదేశాగమనం

—(o)—

అమెరికా, బ్రిటన్ దేశాలలో పర్యటన పూర్తి చేసుకొని రెండు రోజుల క్రిందట భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు స్వదేశానికి విచ్చేసినారు. భారత రాష్ట్రపతి అధికార పూర్వక హోదాలో ఇంగ్లండుకు వెళ్లడము యిదే ప్రథమ పర్యాయము; రాష్ట్రపతి రాధాకృష్ణగారి అమెరికా బ్రిటన్‌ల పర్యటన సంపూర్ణముగా విజయవంతమైనదనిచెప్పవచ్చును. రాష్ట్రపతి అమెరికా, బ్రిటన్‌ల పర్యటన ఉద్దేశ్యమును జాగ్రత్తగా గమనించక పోయినచో పర్యటన ఫలితాలను గురించి సరియైన అభిప్రాయము యేర్పడజాలదు. కేంద్ర మంత్రులు, అధికారుల ప్రతినిధి వర్గాల పర్యటనకు రాష్ట్రపతి స్థాయిలో ఉన్నవారి పర్యటనకు గల భేదాన్ని యీ సందర్భములో మనము విస్మరించరాదు. మనకు కావలసిన ఆయుధ సహాయాన్ని గురించి గాని, ఆర్థిక సహాయాన్ని గురించి గాని లేక యే ప్రత్యేకమైన సమస్యమీదనో విదేశాల అధికారులతో రాష్ట్రపతి సంప్రదింపులు జరుపలేదు. చట్టరీత్యా మన రాష్ట్రపతిపదవికి యెంత ఉన్నతమైన గౌరవము ఉన్నదో ఆ గౌరవముతో పాటు రాష్ట్రపతి స్థానానికి పరిమితులు గూడ ఉన్నవి. ఈ వాస్తవాన్ని అమెరికా, బ్రిటన్ దేశాలలోని కొందరు అర్థము చేసుకొనలేక పోయినారు. రాష్ట్రపతి రాధాకృష్ణ పండితుని పర్యటన ప్రారంభమున మేము అభిప్రాయపడినట్లు అమెరికా, బ్రిటన్ దేశాలలో భారతదేశముపట్ల సరియైన అవగాహన యేర్పడుటకు యీ పర్యటన యెంతగానో తోడ్పడినది.

స్వదేశానికి విచ్చేసిన తరువాత ఢిల్లీ పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు యిదే అభిప్రాయాన్ని శ్రీ రాధాకృష్ణ గారు వ్యక్తీకరించినారు. అమెరికా, బ్రిటన్ దేశాల యందు పర్యటన జరుపడములో తమ ప్రధానమైన ఉద్దేశ్యము భారత దేశముపట్ల ఆ దేశాలలో సుహృద్భావాన్ని సృష్టించడమేనని రాష్ట్రపతి రాధాకృష్ణ వెల్లడించినారు. అమెరికా, బ్రిటన్ దేశాలయందు మన విధానాలతో, కార్యక్రమాలతో అంగీకారము కుదురని వారు చాలమంది ఉన్నారని చెప్పవచ్చును. అంతమాత్రాన ఆయా దేశాలకు వెళ్ళినప్పుడు వారికి నచ్చిన మాటలనే వల్లించుట వలన శాశ్వతమైన ప్రయోజనము చేకూరజాలదు. అందుచేత మన ఆశయాలను, విధానాలను యెట్టి అరమరికలులేకుండా అమెరికా, బ్రిటన్‌లలో రాధాకృష్ణ గారు స్పష్టీకరించినారు. వ్యక్తి స్వేచ్ఛ, సాంఘిక న్యాయము, శాంతి భారతదేశానికి యెంతప్రియమైనవో, మహాపురుషుడు శ్రీ జవహర్‌లాల్ నాయకత్వము క్రింద భారతదేశము పటిష్టమై, ఆధునికతవైపున యేవిధముగా పురోగమించుచున్నదో భారత రాష్ట్రపతి అమెరికా, బ్రిటన్‌లలో వివరించినారు. భారతదేశము అనుసరించుచున్న విదేశాంగ విధానము యొక్క ప్రాశస్త్యముతో పాటు ప్రపంచ శాంతికి అతి ప్రధానములైన పలు సత్వ నిర్మూలనను గురించి, జాతి విచక్షణను రూపుమాపుటను గురించి గూడ శ్రీ రాధాకృష్ణ అమెరికా, బ్రిటన్‌లలో నొక్కి చెప్పినారు.

శ్రీ రాధాకృష్ణ పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులపు వివరించిన మరొక విషయము చాల ముఖ్యమైనది; శ్రీ నెహ్రూ నాయకత్వమున మన దేశము జరుపుచున్న కృషిని శ్రీ రాధాకృష్ణ ప్రస్తావించుట జరిగినది. భారతదేశాన్ని సమైక్య పరచి ఆధునికము చేయడానికి శ్రీ నెహ్రూ నాయకత్వములో జరుగుచున్న ప్రయత్నాలను అమెరికా, బ్రిటన్‌లలో వివరించినట్లు శ్రీ రాధాకృష్ణ వెల్లడించినారు. కొన్ని అమెరికా పత్రికలలో అమెరికాపత్రికల అడుగుజాడలలో నడిచే కొన్ని భారతీయ పత్రికలలో యిటీవల శ్రీ నెహ్రూకు వ్యతిరేకముగా వ్యక్తిగత విమర్శలు చేయబడినవి. తమ దేశాలలో జరుగుచున్న అవినీతి చర్యలను, జాతి విచక్షణ విలయాన్ని ప్రక్కకు తప్పించి యితర దేశాలకు నీతిబోధ చేయడము, అర్థరహితమైన వ్రాతలు ప్రచారము చేయడము యీ పత్రికల పని. వీరికి జవాబుగా, కొన్ని వర్గాలలో ప్రచారమగుచున్న దురభిప్రాయాలకు, అపోహలకు సమాధానముగా శ్రీ రాధాకృష్ణ తమ అభిప్రాయాలను స్పష్టము చేసినారు. విజయవంతముగా పర్యటన ముగిసిన సందర్భమున శ్రీ రాధాకృష్ణకు మా అభినందనలు.

సహకార సంఘాల అభివృద్ధి

61-62 లో రూ 228.09 కోట్లు

ఋణాలు మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 26

తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరములో-అనగా 1961-62 లో సహకార ఉద్యమ ద్వారా చెప్పతగిన అభివృద్ధి సాగించబడింది.

కేంద్ర సమాజాభివృద్ధి, సహకార వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లభించిన వివరాలనుబట్టి గత రెండు ప్రణాళికల కాలంతోకంటే తృతీయ ప్రణాళికా కాలంలో సహకార రంగానికి చెందిన అన్నిరకాల కార్యక్రమాలలోనూ అభివృద్ధి కనిపించినట్లు తెలుస్తున్నది.

1950-51 లో పలురకాల సహకార సంఘాలసంఖ్య 1.8 లక్షలు మాత్రమేకాగా ఇప్పుడు వీటిసంఖ్య 3.3 లక్షలకు పెరిగింది. ఈ సహకార సంఘాల వాటా మూలధనం, నిర్వహణ మూలధనం గత రెండు ప్రణాళికల కాలంకంటే దాదాపు అయిదు రెట్లు పెరిగింది. ఈ పెరుగుదలనుబట్టి ఆహారోత్పత్తి పెంపొందింప చెయ్యడానికిగాను వ్యవసాయదారుల అవసరాలను తీర్చేందుకు ఈ సహకార సంఘాలు బాగా కృషిచేస్తున్నాయని స్పష్టమవుతోంది.

1960-61 వ సంవత్సరంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, బహుళార్థసాధక సహకార సంఘాలు 2,12,129 మాత్రమే ఉండగా 1961-62 లో వీటిసంఖ్య 2,14,942 కు పెరిగింది, 1960-61 లో వీటిలో సభ్యులసంఖ్య 170.41 లక్షలు మాత్రమేకాగా 1961-62లో వీటిసంఖ్య 195.60 లక్షలకు పెరిగింది. ఈసంఘాల మూలముగా మొత్తం గ్రామీణ జనాభాలో మూడోవంతు జనానికి ప్రయోజనం కలిగింది. సగటున ఒక్కొక్కసంఘంలో 90 మందిసభ్యులు ఉన్నారని తెలుస్తున్నది.

పూర్వంకంటే ఎక్కువ వనరులు అందుబాటులో ఉండడంచేత ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ఈ సంవత్సరం ఎక్కువ వ్యాపారము చేశాయి. ఈ సంఘాలు 1961-62 వ సంవత్సరంలో రూ 228.09 కోట్ల మేరకు అప్పులు మంజూరుచేశాయి. ఈ మొత్తం అంతకుముందు సంవత్సరము ఇలా ఇచ్చిన అప్పుమొత్తముకంటే రూ 25.34 కోట్లు ఎక్కువ.

పరపతి సహకార సంఘాలు, బహుళార్థసాధక సహకార సంఘాలు మంజూరుచేసిన స్వల్పకాలిక ఋణాలలో 84 శాతం ఆయా పంటకాలాలలో వ్యవసాయ కార్యక్రమాల నిర్వహణలో రైతుల అవసరాలు తీర్చటానికి, వ్యవసాయ పనిముట్లు కొనుగోలుకూ, ధాన్యం మార్కెటింగుకూగాను పంపిణీ చేయడం జరిగింది. బావులత్రవ్వడానికీ లేదా బావులుబాగు చెయ్యడానికీ, యంత్రాలు, పశువులు కొనుక్కోడానికీ మొదలైన వాటికిగాను మధ్యకాలికఋణాలు మంజూరైనాయి.

సుమారు 80,000 ప్రాథమిక సహకార సంఘాలు రైతులకు అప్పులు ఇవ్వడమేకాకుండా ఒకటి రెండు సేవా సహకార కార్యక్రమాలు నిర్వహించాయి.

జార్జిటౌనులో ప్రదర్శనలు

కార్మికుల సమ్మె 67వ రోజు

జార్జిటౌన్, జూన్ 26

నేటిమధ్యాహ్నం బ్రిటిష్‌గయానా రాజధాని జార్జిటౌన్‌లోని విద్యాశాఖ భవనంపై బాంబు ప్రయోగం జరిగింది. భవనాన్ని ముట్టడించిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలను చెదరగొట్టేందుకు పోలీసులో బాష్పవాయువు ప్రయోగించారు.

నగరంలో గవర్నరు జనరల్ నిషేధాజ్ఞలు జారీచేసినప్పటికీవాటిని ఉల్లంఘించి నేడు నగర వీధుల్లో నాల్గువేల మంది ప్రదర్శనలు జరిపారు. ఇద్దరు ప్రదర్శకుల్ని ఒక పర్యాయం కాల్చంపిన ఒక భారతీయుని వ్యాపార కేంద్రంపై ప్రదర్శకులు ముట్టడిజరుపగా వారిని చెదరగొట్టడానికి కూడా బాష్పవాయు ప్రయోగం జరిగింది.

ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ పిలుపుపై ప్రారంభమైన కార్మికుల విస్తృత సమ్మె నేడు 67వ రోజులో ప్రవేశించింది.

బొంబాయి రేవు కార్మికుల సమ్మె

బొంబాయి, జూన్ 26

గత అర్థరాత్రి నుండి బొంబాయి హార్బర్ కార్మికులు సమ్మె ప్రారంభించారు. అలెగ్జాండ్రా, ఫ్రిన్సెస్, విక్టోరియా డాక్సులోదాదాపు 40 నౌకలు లంగరు వేయబడి నిలిచిఉన్నాయి. వాటినుండి సరుకులు దించేవారు ఎవ్వరూ లేరు.

రేవు అధికారులు సమ్మె చట్టవిరుద్ధమని ప్రకటించారు.

షాంబే పదవీచ్యుతి

తూర్పు కటాంగా రాష్ట్రం ఏర్పాటు చేస్తూ కాంగో పార్లమెంటు చేసిన చట్టం పర్యవసానం

లియోపాల్డువిల్, జూన్ 26

కాంగో పార్లమెంటు నిన్నటి సమావేశంలో తూర్పు కటాంగా అనుకొన్న రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి దక్షిణ కటాంగా అధ్యక్షుడుగా ఉన్న మాసే షోంబేన్ను పదవినుండి దింపింది.

ప్రస్తుతం షోంబే ఒక ప్యారిస్ చికిత్సాలయంలో వైద్య చికిత్స పొందుతున్నాడు. ఇటీవలనే ఆతడు కటాంగా నుండి వెళ్ళిపోయాడు; ఇప్పుడాతనిని దక్షిణ కటాంగా అధ్యక్షపదవినుండి తొలగించడం వల్ల ఎలిజబెత్‌విల్ శాసన సభా సభ్యత్వాన్ని కూడాకోల్పోయాడన్న మాట.

కాంగో సెనేట్‌లో వ్యతిరేకులు లేకుండా ఈ చట్టం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ప్రతినిధుల సభలో ఇదివరకే అంగీకరింపబడిన ఈ చట్టంపై ఇక ప్రెసిడెంట్ కసాబుబు ఆమోద ముద్ర ఉండాలి. ఈ ఆమోద ముద్ర పడడం నిస్సందేహమేనని అభిజ్ఞులు తెలుపుతున్నారు.

కొత్తగా తూర్పు కటాంగా రాష్ట్ర నిర్మాణమంటే 1960 లో కాంగో స్వాతంత్ర్యానంతరం మూడోసారి కంటాంగా విభజన మన్నమాట. నిన్న ఆమోదింపబడిన చట్టం ప్రకారం 1935 చట్టం సవరించబడి దక్షిణ కటాంగాకు చట్టబద్ధమైన అస్తిత్వమే లేదని స్పష్టీకరించబడింది.

ఎలిజబెత్‌విల్ శాసన సభకు ఇకపై తూర్పు కటాంగా నియోజక వర్గాలనుండి ఎన్నికైనవారే ఉంటారు ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఎన్నుకోబడాల్సిఉంటుంది. కాగా ఈ ప్రభుత్వములో షోంబే ఉండేవీలు లేదు. షోంబే నియోజక వర్గం పశ్చిమ కటాంగాలో ఉన్నది. ఇప్పుడు పశ్చిమ కటాంగా కొత్త లువాలబా రాష్ట్రంలో భాగముగా చేర్చబడింది.

6 లక్షల విలువచేసే బంగారం పట్టుబడి

పాంబన్, జూన్ 23

ఇక్కడికి 22 మైళ్ల దూరానగల మద్రాం అనుచోట ఒకనగల వ్యాపారి ఇంట 6 లక్షల విలువగల 59 వేల గ్రాముల బంగారం పట్టుబడింది.

నిన్న కస్టమ్స్ అధికారులు ఆ వ్యాపారి ఇంటిని సోదా చేశారు. ఆ ఇంటిలో కాంక్రీట్ ఫ్లోరింగ్ దిగువన ఆ బంగారం రహస్యంగా దాచబడింది.

దక్షిణాఫ్రికాపట్ల బ్రిటను అమెరికాల స్నేహదృష్టి

టాంగనీకా ఉపాధ్యక్షుని విమర్శ

బారెస్సలాం, జూన్ 26

శత్రువుగా వ్యవహరిస్తున్న దక్షిణాఫ్రికాతో బ్రిటన్, అమెరికాలు ఇంకా స్నేహసంబంధాల్ని కొనసాగించడం స్వతంత్ర ఆఫ్రికా దేశాలు సహించజాలవని టాంగనీకా ఉపాధ్యక్షుడు రష్దీ కవావా ఇక్కడ ప్రకటించాడు.

తొమ్మిదిరాజ్యాల ఆఫ్రికావిముక్తి సమితి సమావేశం నిన్న యిక్కడ ప్రారంభమైనప్పుడు రష్దీ కవావా ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాలో అరుసరిస్తున్న వర్ణవిద్వేషవిధానాలకుమద్దతుచార్లుగా బ్రిటన్ అమెరికాలువ్యవహరిస్తున్నట్లు ఆ దేశాలతో దక్షిణాఫ్రికా వాణిజ్య సంబంధాలే బుజువు చేస్తున్నాయని పేర్కొన్నాడు.

రానున్న ఉద్యమంలో ఈవిషయమై రాజీ పద్ధతి ఏమీ ఉండబోదని టాంగనీకా ఉపాధ్యక్షుడు ప్రకటించాడు. దక్షిణాఫ్రికాలో వలస రాజ్యాలన్నింటినీ విముక్త పరచాల్సిందిగా ఆఫ్రికా విముక్తి సమితి పిలుపునిచ్చి ఉంది.

ఏ రాజ్యమైనాసరే ఆఫ్రికావిముక్తి ఉద్యమం పడానైనా ఉండాలి లేదా ఎదిరిపక్షంలోనైనా చేరాలి. మధ్యే మార్గమంటూ లేదు. తటస్థ నీతికి, కూటమి వ్యతిరేకతకు ఈ విషయంలో తావులేదు అని కూడా రష్దీ కవావా అన్నాడు.

త్రాగే నీరులేక 150 పశువుల మృతి

రాజకోట, జూన్ 26

కచ్‌జిల్లా బున్ని ప్రాంతంలో పశువులకు త్రాగే నీరు లభించక దాదాపు 150 పశువులు చనిపోయినట్లు జిల్లా అధికారులకు తెలియవచ్చింది.

గత సంవత్సరం సరిగా వర్షాలు పడక కొన్ని ప్రాంతాల్లో కరవు పరిస్థితులేర్పడి పశుగ్రాసానికి నీటికి కరవు ఏర్పడింది. ఈ యేడాది కూడా ఇంత వరకూ వర్షాలు కురువలేదు. అయితే పశుగ్రాసం మాత్రం కొరతగా లేదు.

పాఠశాలల స్థాయి పెంపుదలకు ప్రధానోపాధ్యాయుల సిఫారసులు

హైదరాబాదు, జూన్ 26

హైదరాబాదు నగరంలోని ఉన్నత మాధ్యమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం శనివారం నాడు పరిసమాప్తమైనది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. సోమసుందరము ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

పాఠశాలల స్థాయిని పెంచే విషయమై ఈ సమావేశం వివిధ సిఫారసులు చేసింది.

ప్రతి పాఠశాలకూడా తప్పకుండా అమలు పరచవలసిన ఒక కనీస కార్యక్రమం రూపొందించబడింది. ప్రధానోపాధ్యాయులందరూ దాన్ని ఆమోదించారు.

పాఠశాలలో విద్యార్థులసంఖ్య విరళముగా పెరుగుతున్నందున అందుకు అనుగుణ్యంగా సరిపోనుపోటు లేకపోవడం పాఠశాలల భవనాలు కొన్ని శిథిలావస్థలో ఉన్నందున ఈ సమావేశం తీవ్రఆందోళనను వ్యక్తపరిచింది.

ప్రాధాన్యక్రమం ప్రకారం, పాఠశాల అవసరాలకోసం పసూలైన ఫీసును వ్యయంచేసికోవడానికి ప్రధానోపాధ్యాయులకు అధికారం ఉండాలనీ ఈ సమావేశం నిర్ణయించింది.

ప్రైవేటు పాఠశాలలలోనిప్రతిభతరగతిలోనూ పరిమితంగా విద్యార్థులను చేర్చుకొని, అడ్మిషనులు నిలిపివేయగా ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సెక్షనులో విద్యార్థులసంఖ్య 70 వరకూ ఉంటున్నదనీ, అందువల్ల ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషనులు నిలిపివేయవలసిందిగా విద్యాశాఖ ఉత్తర్వు ఇవ్వాలనీ ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఉపాధ్యాయుల పిల్లలకు విశ్వవిద్యాలయాలలో ఎక్కువసౌకర్యాలు కలిగించాలని ఈ సమావేశము అభిప్రాయపడింది.

నేటిచైనాలో ప్రజల యాతనా జీవితం

నేటి చైనాలో సామాన్య ప్రజల జీవితం ఏవిధంగా వుంది? రక్తపాతము, హింసాకాండ, కుట్రలతో నేటి ప్రజా జీవితం నిండివున్నదని అక్కడినుంచి బయటకు పొక్కి వార్తలను బట్టి, చైనా వెళ్ళి కళ్ళారా చూచి తిరిగి వచ్చిన పరిశీలకుల కథనాలనుబట్టి తెలుస్తున్నది. వీటికితోడు మానవుడికి స్వేచ్ఛ అసలే పూజ్యం.

కమ్యూనులు యేర్పడడముతో, చైనాలోని స్త్రీ, పురుషులకు వ్యక్తిగత హక్కులు మరించి పోయాయి. ప్రజలు తమ సంఘాలలోనే పలుకుబడి పోయింది. ఇప్పుడు ఎవరికైనా యే క్షణంలోనైనా ఏదో ఒక పని పెట్టి యెన్ని వేల మైళ్ళ దూరమైనా పంపవచ్చు. యెవరూ కూడా తన పనిమీద యెక్కడికి కదలడానికి వీల్లేదు. ఆ విధముగా వెళ్ళడానికి అనుజ్ఞాలేదు. అన్ని రోడ్లపైన ప్రయాణం బంద్ చేశారు.

ప్రఖ్యాత భారతీయ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ కమ్యూనిస్టు చైనా నుంచి తిరిగి వచ్చి "ప్రజా కమ్యూన్‌ల్ పెద్ద బాధ్యతప్రదర్శనశాలలనీ, అక్కడిమానవులను జంతువులవలె చూస్తున్నారనీ" చెప్పారు. అక్కడ వున్న వారిలో ఒక్కరి ముఖముకూడా కళకళలాడుతూ లేదనీ, వారిముఖాలు చూస్తే రైతులు యెంతటి దుర్భరపరిస్థితిలో వున్నారో తెలుస్తుందనికూడా ఆయన అన్నారు. చైనా పాలకుల దృష్టిలో అవి కల్పవృక్షం వంటివి. అక్కడ ఉచితఆహారం, ఉచితవస్త్రాలు, ఉచిత ప్రసూతి సౌకర్యాలు, ఉచిత వైద్య సౌకర్యం, ఉచిత వివాహాలు, ఉచిత దహన సంస్కారం, ఉచితవిద్య, ఉచిత వసతులు, ఉచిత తురకర్మ, ఉచితంగా వినోదాలు, వీటి యథార్థ గాథ తెలుసుకుంటే బండారం బయట పడుతుంది.

ఉచిత వస్త్రాలు

కమ్యూనుసభ్యులకుసాలుకుమూడు గజాలగుడ్డ కొనుక్కోడానికి అనుమతి పత్రాలు యిస్తారు. ఆగుడ్డతో కుట్టించుకొనే సూటు సంవత్సరమంతా రావాలని పాలకుల వుద్దేశ్యం. పెద్దవారు దానిని ధరించిన తరువాత పిల్లలకుసరిపోయేట్లుగా దాన్ని తగ్గిస్తారు. అది పిల్లలకు కూడా పనికి రాకపోతే ఇతరదుస్తులకు మాసికలు వేయడానికి వుపయోగిస్తారు.

చైనాలో మరణించినవారినిసమాధి చేసేపద్ధతి యేమిటంటే నగ్నశరీరాన్ని భూమిలో లోతుగా పాతిపెడతారు. శవ పేటికలుండవు. శవాలను గడ్డి దాపలలో చుట్టి పొలాలలో పాతిపెడతారు.

ఈ కమ్యూన్‌లలోని ప్రజలు యంత్రాలకంటె హీనముగా తయారయినారు. వ్యక్తిత్వం కొంతైనా నిలబెట్టుకోడానికి ప్రయత్నించినవారిని "విప్లవ వ్యతిరేకులని" నామకరణము చేసి, కాయకష్టం ద్వారా వారిని మరమ్మతు చేస్తారు.

విప్లవ వ్యతిరేకులను చాకిరీకేంద్రాలకు పంపే ముందు "మానసికవత్తిడికి" గురి అవుతారు. వారిని ప్రశ్నలతో వేధించి నానా హింసలూ పెడతారు. ఈ ప్రశ్నల తతంగం సాధారణముగా రాత్రిళ్ళు ప్రారంభమౌతుంది. కొన్ని రోజులు సాగుతుంది. ఆ నరకంలో నుంచిబయటపడ్డ ఒకవిద్యార్థి "అక్కడ రకరకాల ప్రశ్నలడిగి వేధిస్తారు. మనజవాబులలోని ఫుల్ స్టాపులూ, కామాలు సైతం లెక్కపెడతారు. వారికి నచ్చే సమాధానాలు చెప్పించుకోడానికి బెదిరిస్తారు, అదిరిస్తారు," అన్నారు.

ఇకచాకిరీ కేంద్రాలలో ప్రతివాడూ రోజుకు 13 గంటలు పనిచేయాలి. ప్రతి సాయంత్రం ఆత్మనిందా తరగతులకు హాజరై అధ్యక్షుడు మావో అభిప్రాయాలను తెలుసుకోవాలి. ఎవరికైనా ఏ పనైనా యివ్వవచ్చు. వీసమెత్తు పని యెన్నడూ చేయని ఒక ప్రొఫెసరును పెద్దబరువులు మోయమనవచ్చు.

చైనా ప్రభుత్వంలోనూ, కమ్యూనిస్టు పార్టీలోనూ యెనిమిదేళ్ళపాటు ఉన్నత పదవు లాక్రమించిన డాక్టర్ చౌ-చింగ్‌రెన్ "పదేళ్లతు ఫాను" అన్న తన గ్రంథంలో ఇలా వ్రాశాడు. "కమ్యూన్‌లలోని ప్రజలపై పాలకులు రైతు తన గాడిదమీద చూపేటంత దయ కూడా చూపరు."

వైద్యుల మీద

పార్టీ ఆదేశాలు వైద్యుల చికిత్సా కార్యక్రమాలకు ప్రతిబంధకంగా వుంటాయి. ఒక్కొక్క డాక్టరుకు తగినన్ని కేసులు రావడం లేదని పార్టీ భావిస్తే ఆయనకు గడ్డికోతవనో మరో పనో యిస్తారు. కమ్యూన్‌లలోని వైద్యులు ప్రతిరోజూ మూడు గంటల సేపు ఉచితంగా వినోద కార్యక్రమస్థలాన్ని శుభ్రం చేయడం, ఊడ్చడం మొదలైన పనులు విధిగా చేయాలి.

విద్యార్థులు

కమ్యూనిస్టుల కబంధహస్తాలలో గ్రంథాలను పేకముక్కలు కలిపినట్లు తిరిగి తిరిగి కలుపుతూ వుంటారు. మార్క్సిస్, వోలషైర్‌ల గ్రంథాలను తారుమారు చేయడమే గాక, ఆ గ్రంథాలను పునఃసంహరించి వాటి స్థానంలో మార్క్సిస్టు వ్యాఖ్యానాలనునింపారు.

కార్మికులు

చైనాలోని కార్మికుల స్థితి మరీ ఘోరం. కమ్యూనిస్టు పార్టీవారిని బ్రిగేడ్లు, కంపెనీలు, ప్లాటూన్‌లు, స్క్వాడ్సు క్రింద యేర్పాటు చేస్తుంది. కార్మికులు పనిలోకి వెళ్ళేముందు కనాతు చేయాలి. పని అయిన తరువాత శాంతి పడుకోబోయే ముందు హాజరు పట్టీ తీసుకుంటారు. పని వేగం తగ్గినట్లు అనుమానం వస్తే తోటి వారి ముందు అవమానపరచడమేగాక ఇచ్చే ఆహారం తగ్గించబడుతుంది. కార్మికుడు దేనికైనా అసమ్మతి తెలియచేస్తే అతని కుటుంబానికి యిచ్చే ఆహారము నిలిపివేయబడుతుంది. జీతం పెంచుమని అడిగినవాడు వ్యక్తిత్వ పోకడలున్నవాడు.

తల్లుల దురవస్థ

అన్ని నాగరక దేశాలలోనూ స్త్రీ ఏ దేశస్థుణ్ని పెళ్లాడితే ఆమెకు కూడా భర్త జాతీయతనిస్తుంది. చైనాలో మాత్రం విదేశస్త్రీ చైనీయుణ్ణివివాహమాడి పిల్లలను కనినా చైనా జాతీయత లభించదు. చైనీయులనువివాహమాడిన విదేశస్త్రీలను తనపిల్లలనుంచి వేరు చేసి బలవంతంగా దేశము నుంచి పంపేస్తారు. యెందువల్లనంటే చైనాలోని యథార్థ పరిస్థితులు బయటివారికి తెలియకూడదు. మిశ్రమ వివాహాలు చైనాలో విచ్ఛిన్నకర చేయబడుతున్నాయి. యెందువల్లనంటే మావో అబద్ధాల గోడ చెక్కు చెదరకుండా వుండాలి. ఒక శరదార్థిని ఫ్రెంచి సోషలిస్టు రచయిత సుజానాలాబిన్‌కు చేసిన విజ్ఞప్తిని పరిశీలించండి. "మీరు గ్రంథాలు వ్రాస్తారు. నాపిల్లలను నా దగ్గరకు చేర్చేందుకు మీరేమీ చేయలేరా? చైనాలోని ఆరువందల మిలియన్‌ల రైతులలో ఒకరిద్దరు తగ్గితే మావోకు కలిగే నష్టమేమిటి?"

గృహ జీవితం

చైనాలో వివాహంఒకదురాచారం క్రింద పరిగణించ బడుతున్నది. "ప్రేమ వివాహాలు" బూర్జువాలు చేసే తప్పులు అని చైనావారు అంటారు. పెళ్ళిఅయిన తర్వాత కూడా భార్యా భర్తల రాజకీయ ఉద్దేశ్యాలు వారిద్దరి సంబంధాలను నిర్ణయిస్తాయి. కమ్యూనిస్టుసిద్ధాంతాలకువ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేస్తే తేలికగా విడాకులు దొరుకుతాయి.

చైనాలో నేటి ప్రజలు ఆశూన్యలోక నరకంలోంచి సౌఖ్యవంతమైన చోటికి యెప్పుడు పోదామా అని ఆందోళన పడుతున్నారు.

— ఎస్. గోవింద్

రైఫిల్ శిక్షణ పాఠశాల

గవర్నరు ప్రారంభోత్సవం

హైదరాబాదు, జూన్ 26

జూన్ 29వ తేదీన రైఫిల్ శిక్షణ మరియు ప్రథమచికిత్సాశిక్షణ పాఠశాలకు రాష్ట్ర గవర్నరు శ్రీ నగేష్ ప్రారంభోత్సవంచేస్తారని ఆంధ్రప్రదేశ్ రైఫిల్ శిక్షణ, ప్రథమ చికిత్సా పాఠశాల కమిటీ అధ్యక్షులు డాక్టరు బూర్గుల రామకృష్ణారావు నిన్న విలేఖరులతో అన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన వెనువెంటనే ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ ఈ పథకాన్ని రూపొందించినదనీ, కొన్ని కారణాలవల్ల పాఠశాలను లోగడే ప్రారంభించడానికి వీలులేక పోయిందనీఅన్నారు.

ఈ పాఠశాల నిర్వహణకు అయ్యే వ్యయాన్ని భరించడానికి సంబంధించిన విపుల పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

నగరానికి శాశ్వతవచ్చినప్పుడు ఈ రైఫిల్ శిక్షణ పాఠశాలను సందర్శించాలని అభిప్రాయపడుతున్నట్లు ప్రధాని శ్రీ నెహ్

డక్కన్ మానవ సేవా సమితి కార్యవర్గము

సికింద్రాబాదు, జూన్ 26

జులై 7,8 తేదీలలో జరుగనున్న మాతా పూజా ఉత్సవాలు ఏర్పాటు చేయడానికిగాను వచ్చే సంవత్సరానికి డక్కన్ మానవ సేవా సమితి కార్యవర్గానికి ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

శ్రీయుతులు వి. ఆర్. లక్ష్మయ్య (అధ్యక్షుడు), అన్నం రామలింగం, పి. వీరయ్య. యాదవ్ (కార్యదర్శులు), బండారి సత్యనారాయణ, వి. విశ్వనాథశాస్త్రి, టి.శివలింగం(సహాయ కార్యదర్శులు), ఎ. తంగపాండు, (కన్వీనరు ఆర్థిక సంఘం), వి. హనుమంతరావు (కన్వీనరు ప్రచారసంఘం). వి. హీరోజీరావు (కన్వీనరు ఆఫీస్ కమిటీ), యం. రాజేంద్రయ్య (కన్వీనరు సేవాదళ సంఘం).

ఈఉత్సవానికిసంబంధించినసాంఘిక, బాలంటీరు సంస్థలన్నీ సమితికి సహకరించాలని కోరబడ్డారు.

పుదుచ్చేరి వైద్య కళాశాల

బిటన్‌నుంచి పరికరములు

పుదుచ్చేరి, జూన్ 26

పుదుచ్చేరి వైద్య కళాశాలకు సా 3,500 లు చేసే పరిశోధన పరికరములను కొలంబో సాంకేతిక సహకార పథకం ప్రకారం బిటన్ సప్లయ్ చేయనున్నది. శిక్షణ శాస్త్ర, శరీర శాస్త్రమూ. రసాయన శాస్త్రమూ, పాథాలజీ, క్రిమి శాస్త్రములలో పరిశోధనలకూ అవసరమైన పరికరములు.

—....

శ్రీ కృష్ణమీనన్‌కు సోదరి వియోగం

బొంబాయి, జూన్ 26

మాజీ రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ సోదరి శ్రీమతి జానకమ్మా అమృతమీనన్ నిన్న తన 69వ యేట మృతి చెందింది. కొన్నాళ్ళుగా ఆమె అనారోగ్యముతో బాధపడుతున్నారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు కూడా ఉన్నారు.

IN THE COURT OF 3rd ASST JUDGE
CITY CIVIL COURT AT HYD
O. S No. 122 of 1962.

Between
Pomala Rajaiah and others ... Plaintiffs
Papamma w/o Yellappa
R/o Merkal Dist. Hyd ... Defendant

The above suit for recovery of Rs. 480/- (Damages) from the defendant is posted to 4th July 1963. If she does not appear before the above Court on 4th July 1963 she will be set exparte.

By order
Charkaman City Hyd.
June 1963. } K. Vidyanand B A LL B
Advocate.

కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్

ప్రకటన

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ ఇంటిగ్రేటెడ్ ఎమ్. బి. బి. ఎస్. కోర్సులో మొదటి; రెండవ సంవత్సరములకు ప్రవేశమునకు దరఖాస్తులు పెట్టియున్న అభ్యర్థులు 1-7-1963 సోమవారం ఉ॥ 11-0 గం॥ వరంగల్ మెడికల్ కాలేజీ సెలక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూకు హాజరు కావలెను. దీనినే వ్యక్తిగత ఆహ్వానంగా భావించుకోగలరు.

(సం) టి. లక్ష్మీ నారాయణ
ప్రిన్సిపాల్ & ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి,
25-61963

గవర్నమెంట్ ఎంప్లాయీస్ (కన్‌స్యూమర్స్) కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్

C. S. E. No. 8. ముకరంజాహి రోడ్డు T. A. 191
హైద్రాబాద్.

ఎన్నికలు

డిపో స్థాయిలో ప్రతినిధుల ఎన్నిక, ప్రతినిధుల ద్వారా స్టోర్సు డైరెక్టర్ల (పరిపాలకవర్గ) ఎన్నిక యీ క్రింద కనుబరచినట్లు జరిపించుటకు స్టోర్సు కార్యవర్గము నిర్ణయించినది.

1. డిపో స్థాయిలో ప్రతినిధుల ఎన్నిక. } ఆదివారము 30-6-63న ఆయా డిపోల ఆవరణలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు. మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు.
2. 30-6-63న ఎన్నుకొనబడే ప్రతినిధుల ద్వారా డైరెక్టర్ల ఎన్నిక. } ఆదివారము 7-7-63న ఉదయం 11 గంటలకు స్టోర్సు ఆవరణలో అనగా C. S. B. No. 8 ముకరంజాహి రోడ్డు హైద్రాబాద్‌వద్ద.

డిపోలలో తమ పేర్లను నమోదు చేసుకొనని సభ్యులు దయచేసి ఏదో ఒక డిపోలో తమ అనుకూలము మేరకు నమోదు చేయించుకొన్న ఎన్నికల కార్యక్రమములో పాల్గొనుటకు అర్హత పొందగలరని తెలియచేయడమయినది. సభ్యులు అవసరమయిన ఇతర విషయములను వివరణలను స్టోర్సులో కానీ డిపోలలో కానీ పొందగలరు.

సం.
సెక్రటరి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

పబ్లిక్ వర్క్సుశాఖయందు రిజిస్టర్డు అయిన కంట్రాక్టర్ల వద్దనుండియు మరియు ఫర్ములనుండియు ఈ క్రింద సుదాహరింపబడిన పనికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. పనిపేరు:- ముల్లేపల్లి, హైద్రాబాదులో ప్రభుత్వ పైన్ ఆర్టు మరియు ఆర్కిటెక్చర్ కాలేజి భవనము కట్టుట.
2. కంట్రాక్టు మొత్తము (సుమారు) రు. 6,35,000-00
3. బయాన మొత్తము సొమ్ము రు. 15,975-00
4. అదనపు బయాన సొమ్ము మొత్తము రు. 15,975-00
5. కంట్రాక్టు విధము అమ్‌సెస్ (L. S.)
6. టెండరు ఫారము ఖరీదు రు. 40-80
7. పనిపూర్తి చేయవలసిన వ్యవధి 12 మాసములు

1. టెండర్లు:- 20-7-1963 సాయంత్రము 3-30 గంటల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజున సాయంత్రము 4 గంటలకు ఈ క్రింద సంతకము చేసిన వారిచే తెరువబడును. దరఖాస్తులు (టెండరు ఫారముల ఖరీదుతోసహా) 13-7-1963వ తేదీ వరకు చేరవలయును. ఆ తరువాత వచ్చిన దరఖాస్తులు పరిగణింపబడవు.

2. టెండరు ఫారములు, షెడ్యూళ్లు మరియు స్పెసిఫికేషన్ పత్రములు 15-7-1963వ తేదినుండి ఆఫీసు పనిచేయు సమయములందు పొందవచ్చును.

(సం.) (యం. శేషమాధవరావు)
సూపరింటెండింగ్ యిన్‌జినీయర్ పి. డబ్ల్యు. డి.
హెడ్ క్వార్టర్స్ సర్కిల్,
హైద్రాబాద్ (ఆం-ప్ర)



హైదరాబాద్-ఎ

శుక్రవారం జూన్ 28

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30సుప్రభాత్, కార్యక్రమవివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 గాంధీమార్గము 7-30 వేణువు; నిలయ విద్వాంసుడు 7-45 వి. సత్యనారాయణ: సితార్ 8-00 ఆం-వా 8-15 దేశభక్తి పాటలు 8-30 పప్పు సోమేశ్వరరావు; వీణ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 డి. కె. పట్టమ్మాళ్ 1-30 వి. సత్యనారాయణ: సితార్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీపథ్ (ఉర్దూ), 7-30 హైద్రాబాద్ బి వలె, 7-45 కర్ణాటక సంగీత కచేరి 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30నవ్వులు-నవ్వులు నాటిక రచన: కొంతి కృష్ణమూర్తి 9-45 మహిషాసుర మర్దని నాటిక (హిందీ). రచన; వి. రామమూర్తి "రేణు" 10-15 వి. సత్యనారాయణ; సితార్ 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఎస్. ఎస్. రాజు 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థులకార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి రూపకం 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఇండియా-చైనా భూతం, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-45 పప్పు సోమేశ్వరరావు: వీణ 10-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: 6-55సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 గాంధీమార్గము 7-30 టి.ఆర్. మహాలింగం: వేణువు 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ వలె 8-30 హైద్రాబాద్ వలె, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, రంగస్థల సంగీతం ప్రస్తుత విశేషము మన కర్తవ్యము 1-00 ఎమ్. గోపాలాచారి 1-30 భారత దేశం: చైనాభూతం రూపకం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామలక్ష్మి స్త్రీల కార్యక్రమము, తొలకరి రూపకం రచన: కె. రాజ్యం గ్రామవాణి రంగులరాట్నం పిల్లల కార్యక్రమం, వినపడేకు కథ ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్ గీతం విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు 7-30 జయభేరి రూపకం, 7-45 సంగీత కచేరి 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా-చైనా భూతం, 9-30 నాటిక 9-45 టి. ఆర్. మహాలింగం: వేణువు 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

వైజాగ్‌లో 40 పెంకుటిళ్లు దగ్ధం

హైదరాబాదు, జూన్ 26

వైజాగ్ జిల్లాలోని తాడిగ్రామములో జూన్ 22 నాటి సాయంత్రం ప్రమాదవశమున నిప్పులు చెలరేగిన కారణముగా 42 పెంకుటిళ్ళు దగ్ధమైనవి.

40 ఏళ్ళ స్త్రీ శరీరం తీవ్రంగా కాలినట్లు తెలుస్తున్నది, దర్యాప్తు కొనసాగుతున్నది.

రబీ ఏడు ఉత్తమ వ్యవసాయసంవత్సరం

అయితే బియ్యం వాడకం రాష్ట్రాలవారు తమ అలవాటు గోధుమవైపు మళ్ళించాలని శ్రీపాటిల్ సలహా

బొంబాయి, జూన్ 26

ప్రధానముగా వరిబియ్యం ఆహారానికి వాడుకొనే రాష్ట్రాల ప్రజలు తమ ఆహారపు అలవాట్లను మార్చుకోవలసిందిగా కేంద్రాహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న కోరారు.

ఎక్కువగా ప్రధానముగా బియ్యం వాడే ప్రాంతాల ప్రజలు తమబియ్యం వాడకాన్ని కొంత తగ్గించుకుంటేగాని చాలా సహాయపడిన వారవుతారని బియ్యం వాడకం తగ్గించి గోధుమ వాడకం అలవర్చుకోవాలని శ్రీపాటిల్ అన్నారు.

అంతర్జాతీయ క్లబ్ వారు నిన్న శ్రీ పాటిల్ గౌరవార్థం విందుచేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ పాటిల్ వ్యవసాయ రీత్యాచూస్తే 1963 సంవత్సరం ఉత్తమమైనదిగా తోస్తున్నదని కూడా ప్రకటించాడు. గతకొన్ని సంవత్సరాలుగా దేశంలో వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన పిమ్మట తాని అభిప్రాయానికి వచ్చానని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

కేంద్రాహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అమెరికా, జపాన్‌ల పర్యటన నుండి సోమవారమే ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఆ రెండు దేశాలూ భారతదేశము నుండి ఇతోధికంగా చక్కెర కొనడానికి అంగీకరించినట్లాయన చెప్పారు. ఇంతేకాక అరటిపండ్లు, ఇతర వ్యవసాయోత్పత్తులను కూడా ఈ దేశాలకు ఇండియా ఎగుమతిచేసే అవకాశము ఉండగలదని శ్రీ పాటిల్ ఆశించారు.

—

సంఘ వ్యతిరేక శక్తుల అణచివేత పట్ల పోలీసుల ఉదాసీనత

కార్పొరేషన్ సభ్యుల నిశిత విమర్శ

హైదరాబాద్, జూన్ 26

పాతనగరంలో సంఘ వ్యతిరేక శక్తుల కార్యకలాపాలు, వారిపై చర్యగయికొనే విషయంపట్ల పోలీసుల "ఉదాసీనత" జూదగృహాల కొనసాగింపు, ప్రతిచోటా గుడుంబా, సేందీ, అమ్మకాన్ని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని ప్రతిపక్ష సభ్యులు సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

మేయర్ శ్రీమతి కుముదినీ దేవి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మాజీ హోంమంత్రి ఒకరు పదవిలో ఉన్నప్పుడు ఒక జూదగృహానికి పారంభోత్సవం జరిపారన్న విషయాన్ని కార్పొరేషన్‌లోని ఒకేఒక సోషలిస్టు సభ్యుడైన శ్రీ దేవేందర్‌పురి గోస్వామి ప్రస్తావించారు.

శాంతిభద్రతలను నెలకొల్పే సమస్య పట్ల పోలీసుశాఖ నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తున్నదని ఆయన ఆరోపించారు.

పై అనధికార తీర్మానాన్ని శ్రీ మహ్మద్ అహమద్ ప్రతిపాదించారు.

కాంగ్రెసు సభ్యులు అట్టి తీర్మానాన్ని వ్యతిరేకించారు.

హోం మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పాలనలో శాంతి భద్రతలు సురక్షితంగా ఉన్నాయని శ్రీ సత్యనారాయణశాస్త్రి అన్నారు.

అట్టి తీర్మానం కార్పొరేషన్‌కు సంబంధించిన విషయంకాదని కొందరు సభ్యులు పేర్కొన్నారు. ఓటింగ్‌లో తీర్మానం వీగిపోయినది.

గాంధీ మెడికల్ కాలేజీ వెనుక భాగానఉన్న శ్మశాన ప్రదేశాన్ని మూసివేయడానికి సమావేశం ఆమోదించింది.

జంటనగరాలలోని శ్మశాన ప్రదేశాలను పరిరక్షించడానికి చర్యలు గయికొనాలని శ్రీ మహమ్మద్ అహమద్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించినది.

హైద్రాబాద్ క్యారమ్ సంఘానికి 500 రూపాయల గ్రాంటు యిచ్చే విషయమై నిర్ణయాన్ని సమావేశం వాయిదావేసింది.

నగరంలో విద్యుచ్ఛక్తి సరఫరా సంతృప్తికరంగా లేదని పెక్కుమంది సభ్యులు తెలిపారు.

ద్విసభ్య నియోజక వర్గాలను రద్దు చేస్తూ సమావేశం తీర్మానం గయికొన్నది.

— —

ఏలూరు అగ్నిప్రమాద బాధితులకు ప్రధాని జాతీయ సహాయ నిధినుండి విరాళం

ఏలూరు, జూన్ 26

గత సంవత్సరం మార్చి నెలలో సంభవించిన అగ్నిప్రమాదమందు నష్టపోయిన వారికి సహాయార్థం ప్రధాని జాతీయ సహాయ తానిధి నుండి రు. 7818లు విరాళం గాలంచాయి. ఆర్.డి.ఓ. శ్రీజి. వెంకటేశ్వరరావు, తాసిల్దార్ శ్రీ కె. నాగేశ్వరార్హులు ఆ మొత్తాన్ని ఇటికి రు. 24 చొప్పున పంచారు.

మహబూబ్‌నగర్ డి.సి.సి. అధ్యక్ష పదవి

ఐదుగురి పేర్లు వినవస్తున్నవైనం

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, జూన్ 26

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీడి. సంజీవయ్య ఇక్కడికి పర్యటనవచ్చిన సందర్భములో స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయములో రెండు సూచనలకు జరిగిన ప్రత్యక్ష రభసకు శ్రీపి. హనుమంతరావు [యం.పి] మధ్యవర్తిత్వం వహించి ప్రశాంత వాతావరణమును కల్పించిన కారణమున

డా॥ వి. వి. నారాయణమీనన్ కేంద్ర సంగీత నాటక అకాడమీ కార్యవర్గి సదస్యుడు

న్యూఢిల్లీ, జూన్ 26

ఆలిండియా రేడియో ఉప్వూటి డైరెక్టరు జనరల్ గాఉన్న డా॥ వి. వి. నారాయణ మీనన్ కేంద్ర సంగీత నాటక అకాడమీ కార్యవర్గికి గా సదస్యుడుగా ఎన్నికయ్యారు.

(శ్రీ) నారాయణమీనన్ పాశ్చాత్య భారతీయ సంగీత రీతుల్లో నిష్ణ. స్వదేశ విదేశాల్లోని అనేక సంగీత సంస్థలతో ఆయనకు సంబంధం ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీ ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపంచాయితీ ఎన్నికలు అధికార పక్షపు అభ్యర్థుల నిర్బంధాల వల్ల సంగారెడ్డి పట్టణంలో కలకలం వ్యాపించింది. వాస్తవాలను అదుపులోనికి తేవడానికి ఆరోగ్యశాఖ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు.

ఆడవాళ్ళంటే అందరికీ ఆటలే!

ఆడవాళ్ళకు శత్రువుల్లో ఆడవాళ్ళే ఎక్కువ!!

ఈ సత్యాలను కళ్లకుగట్టి అపూర్వానుభూతి కలిగించే

అనురూప పాత్రం:

అనురాగం

నేడే చూడండి!

దర్శకుడు: రామినీడు

నటులు: ఆ...

సంగీతం...

పి.సి.సి. కార్యవర్గ సమావేశం

పట్లు ఆక్షేపణ

కాంగ్రెసు అధ్యక్షునికి ప్రదేశ్ కాంగ్రెసు ప్రత్యర్థి వర్గం ఫిర్యాదులేఖ

హైదరాబాద్, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంలోని ఐదుగురు సభ్యులు శ్రీ వి. బి. రాజు నాయకత్వాన నిన్న కార్యవర్గ సమావేశంనుండి వాకౌట్ చేశారు.

కార్యవర్గం ప్రవర్తనపట్ల ఆక్షేపణను తెలుపుతూ భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యకు లేఖ వ్రాశారు.

కార్యవర్గ సమావేశంనుండి వాకౌటుచేసిన ఇతర సభ్యుల పేర్లు ఇవి: శ్రీయుతులు మంతెన వెంకట రాజు, జనార్దనరెడ్డి, సీతారామస్వామి మూర్తిరాజు,

తాము వాకౌటుచేసిన అనంతరం కార్యవర్గం గైకొనే ఎట్టి నిర్ణయాలైనా సరే కొట్టివేయవలసిందిగా మరల కాంగ్రెస్ అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు. ఇట్టి వివాదానికిగల కారణాలను వివరిస్తూ వీరు వ్రాసిన లేఖలో ఇలా పేర్కొనబడి ఉంది.

"డి. ఆర్. ఓ. ల నియామకానికి సంబంధించిన విషయాన్ని పరిశీలించేందుకు జూన్ 20 నాడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశమైనది. అట్టి సమావేశానికి పి. ఆర్. ఓ. సైతం హాజరైనారు.

కాంగ్రెసు సూత్రావళి ప్రకారం డి. ఆర్. ఓ. లను నియమించే ముందు పి. ఆర్. ఓ. ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాన్ని సంప్రదించాలి.

కార్యవర్గం ఇట్టి విషయాన్ని సూలంకషంగా పరిశీలించే బదులుగా, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, సి. రంగారెడ్డి, పి.సి.సి. ప్రెసిడెంటులతో కూడిన త్రిసభ్య ఉపసంఘానికి ఈ విషయాన్ని అప్పజెప్పాలని ఆ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

ఈ త్రిసభ్య ఉపసంఘం తన ప్రతిపాదనలను నేరుగా పి. [illegible] పంపించాలని [illegible] ఈ విష[illegible]

సి. సి. కార్యదర్శి జూన్ 24 నాటి సాయంత్రం ఒక నోటీసు జారీచేశారు. నోటీసులు అందినవారు సమావేశానికి హాజరైనారు.

ఈ సమావేశం రెండు కారణాల వల్ల సక్రమ పద్ధతిలో పిలువబడలేదని మేము ప్రెసిడెంటుకు చెప్పాము. ఒక కారణం ఏమంటే; మీటింగ్ జరుగుతుందన్న నోటీసు స్వల్ప వ్యవధిలో (20 గంటలుకూడా కాదు) ఇవ్వబడింది. పెక్కు మంది సభ్యులకు నోటీసు అందకపోవడం, లేదా నగరం విడిచి వ్యవస్థలాలకు వెళ్ళి వుండటం (కార్యవర్గంలో మూడవ వంతు సభ్యులు హాజరు కాలేదు); రెండవ కారణం, ఏ అజండా చర్చించడానికైతే సమావేశం పిలువబడ్డదో (డి. ఆర్. ఓ. ల నియామకంపై ఉపసంఘం రిపోర్టు పరిశీలన) అది చర్చించబడదు ఎందుకంటే జూన్ 20 నాడు జరిగిన సమావేశంలో గైకొన్న ఏకగ్రీవ నిర్ణయానికి వ్యతిరేకం అవుతుంది.

ఆ లేఖలో ఇలా పేర్కొనబడి ఉంది:

"తొలి ఆక్షేపణకు ప్రెసిడెంటు చెప్పిన సమాధానం ఏమంటే, స్వల్ప వ్యవధి నోటీసుద్వారా అత్యవసర సమావేశం ఏర్పర్చబడినందున అందుకు చేయగలిగిందేమీలేదని" రెండవ అభ్యంతరానికి సంబంధించి లోగడ జరిగిన సమావేశం విస్పష్టమైన నిర్ణయాన్ని గైకొన్నప్పటికీ ప్రెసిడెంట్ తోసిరాజన్నారు.

ఎ. పి. సి. సి. ప్రెసిడెంట్ చర్య అప్రజాస్వామికమే కాకుండా, కార్యవర్గం గైకొన్న విస్పష్ట ఏకగ్రీవ నిర్ణయానికి వ్యతిరేకమూ అయినందువల్లా మా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తపరిచిన అనంతరం, సమావేశమునుండి వాకౌట్ [illegible]నికి మినహా మాకు మరో [illegible]ము లేదు. మేము వాకౌట్ [illegible]తరం యితరసభ్యులు గయి[illegible] నిర్ణయానికయినా మేము [illegible] కాము."

శాసన పరిషత్తుకు ఎన్నికలు

జులై 12న పార్టీలకు వోటింగు, స్క్రూటినీ వివరాలు వెల్లడి

హైదరాబాదు, జూన్ 26

1962 జూన్‌లో శాసన పరిషత్తుకు జరిగిన ఎన్నికలలో కొందరు అభ్యర్థులు వేసిన వోట్లను లెక్కించి పరిశీలించాలని పార్టీలు కోరినందున హైకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీ పి. శ్రీనివాసాచారితో కూడిన ఏక సభ్యఎన్నికల ట్రిబ్యూనల్ నిన్న పునః పరిశీలనకు స్వీకరించింది.

పార్టీలకు జులై 12న వోటింగ్ స్క్రూటినీ తెలియజేయబడుతుంది.

అసెంబ్లీ నియోజక వర్గంనుండి శాసన పరిషత్తుకు పోటీ చేసిన 18 మందిలో పదిమంది ఎన్నికైనారు. ఎన్నుకోబడిన ఇద్దరు అభ్యర్థులు శ్రీ పళ్ళం రాజు, వి. కూర్మన్నలు మరణించారు. వారి స్థానాలను భర్తీచేయడానికి కొత్తగా ఎన్నికలు నిర్వహించబడినవి. 1.2 నోట్ల తేడాతో ఎన్నికలో ఓడిపోయిన శ్రీ పైడా వెంకటనారాయణ. తన ప్రత్యర్థులైన శ్రీ మాల కొండారెడ్డి, సుధాకర్ రావుల ఎన్నికను సవాలు చేశారు. స్క్రూటినీ సందర్భంలో దాదాపు పది బ్యాలెట్ కాగితాలపట్ల అభ్యంతరం తెల్పబడింది.

రాష్ట్ర ప్రథమరాజకీయ మహిళా సమావేశం

హైదరాబాదు, జూన్ 26

జులై ఆఖరువారంలో హైదరాబాదులో జరుగనున్న రాష్ట్రప్రథమ రాజకీయ మహిళాసమావేశం ఏర్పాటుకుగాను వివిధ ఉపసంఘాలను నియమించేందుకు జూన్ 30వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు గాంధీభవన్‌లో ఆహ్వానసంఘం సమావేశ మవుతున్నది. మంత్రి శ్రీమతి సదాలక్ష్మి ఆహ్వాన సంఘానికి అధ్యక్షురాలు. ఈ సమావేశానికి ప్రారంభోత్సవము చేయడానికి ఇందిరాగాంధీ అంగీకరించినట్లు తెలుస్తున్నది.

అధికార దాహానికి ప్రజాసేవకూ సహజీవనం కుదరదని ఆచార్య వినోబాభావే

కలకత్తా జూన్ 26

అధికారదాహమూ, ప్రజాసేవా రెండూ సహజీవనంచేయజాలవని ఆచార్య వినోబాభావే నిన్న దక్షిణ కలకత్తాలో ఒక ప్రార్థనాసమావేశమందు ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ వినోబాభావే నిన్న కలకత్తా మేయర్ శ్రీ చిత్తరంజన్ చటర్జీతోను మరికొందరు కౌన్సిలర్లతోను చర్చలు జరిపారు. ఈ సందర్భముగా ఆయన మూడుప్రశ్నలవారు (1) కార్పొరేషన్ (2) ప్రజలు (3) ప్రభుత్వమూ చేతులు కలిపి పౌరజీవితంలో పరిస్థితుల్ని చక్కదిద్దాలని లేకుంటే కలకత్తాకు భవిష్యత్తు ఉండబోదనీ ఆచార్యభావే వారికి తెలిపారు.

కలకత్తా నగరాభివృద్ధికి ఆచార్య వినోబా తాను సూచించిన శాంతి సైనిక పథకాన్ని క్రమబద్ధంగా అమలు జరుపాల్సిందిగా కోరారు.

కలకత్తాలో దినదినం అభివృద్ధి చెందిపోతున్న జనాభా సమస్యకూడా చర్చకు వచ్చింది. కలకత్తా నగరమునుండి పరిశ్రమల్ని వికేంద్రీకరించాలనీ కొత్తగా స్థాపించే పరిశ్రమల్ని కొత్త ప్రదేశాల్లోనే స్థాపించాలనీ ఆచార్యభావే సూచించారు. గ్రామాలనుండి ప్రజలు పట్టణాల కెగబడడం నిరోధించవచ్చునన్నారు. ఇందుకు గ్రామ దానోద్యము ఒక పరిష్కారమని ఆయన ప్రస్తావించారు.

శ్రీ ధర్మవీర

న్యూఢిల్లీ, జూన్ 26

కేంద్ర పనులు, గృహవసతి, పునరావాస మంత్రాంగ కార్యదర్శి ధర్మవీర "తమ బాధ్యత" లకు తోడుగా దండకారణ్యడెవలప్ మెంట్ అథారిటీ చైర్మెన్‌గా నియమింపబడినారు. వీరి నియామకం 1969 మే 20 వ తేదీ నుండి అమలులోనికి వస్తుంది.

ఫీల్డు పబ్లిసిటీ యూనిట్లచే రాష్ట్రంలో మే నెలలో 120 ఫిలిం ప్రదర్శనలు

హైదరాబాద్, జూన్ 26

ఆంధ్రప్రదేశ్‌లోని ఫీల్డు పబ్లిసిటీ యూనిట్లు మే నెలలో 120 ఫిలిం ప్రదర్శనలు చూపించారు. సుమారు 2,00,000మంది వీటిని తిలకించారు.

అత్యవసర పరిస్థితి, రక్షణ, అభివృద్ధికి సంబంధించి ఫిలింలు ప్రదర్శించబడ్డాయి.

బ్రహ్మపుత్ర, ఉపనదుల ఉద్ధృతం తగ్గుదల

గౌహతి, జూన్ 26

బ్రహ్మపుత్ర మరియు దాని ఉపనదుల వరదనీటి ఉద్ధృతం క్రమంగా తగ్గుతున్నది. తేజ్‌పూర్ నుండి ఉత్తర లఖీమ్‌పూర్ వరకు శకటముల రాకపోకలు ఉత్తర ట్రంక్ రోడ్డు గుండా జరుగుతున్నవి.

రైళ్ళు గూడా యథాప్రకారము నడుస్తున్నవి.

తేజ్‌పూరు అడ్మినిస్ట్రేటరు ఆర్. కె. బోరా వరదనీటి పరిస్థితి ఆందోళనకరముగాలేదని తెలిపారు. దారాంగ్ జిల్లా పరిస్థితిగూడా మెరుగైంది. నవగాంగ్ జిల్లాలో మాత్రం వరద పరిస్థితిలో మార్పులేదు.

కాంపూరు, జమునాముఖ్, రాహా సర్కిల్‌లలో 35 సహాయతా శిబిరాలు ఏర్పరచబడినవి.

ప్రపంచ మహిళా మహాసభ

చైనాప్రతినిధిని మాట్లాడనివ్వని చైనా

మాస్కో, జూన్ 26

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ మహిళా సభలో చైనీస్ ప్రతినిధికి మాట్లాడుటకు అనుమతి ఇవ్వకపోవడముతో కొంత గలభా జరిగి సమావేశాన్ని కొంతసేపు వాయిదా వేయవలసి వచ్చింది. ఈ సభ కమ్యూనిస్టుల మద్దతుతో జరుగుచున్నది. చైనా-ఇండియా సరిహద్దు వివాదంపై భారత ప్రతినిధి మాట్లాడిన తర్వాత సమాధానమిచ్చుటకయి చైనా ప్రతినిధి లేవగా మాట్లాడుటకు అనుమతి ఇవ్వబడలేదు.

ఐదు రోజులపాటు జరిగే ఈ మహాసభలో ఇప్పటివరకు ఒకమారు ఇటలీ ప్రతినిధివర్గం వాకౌట్ జరిపింది. ఈ సభలకు వెయ్యి మంది ప్రతినిధులు 119 దేశాలనుండి హాజరవుతున్నారు.

భారత ప్రతినిధి శ్రీమతి అరుణా ఆసఫలి మధ్యాహ్న విరామసమయానికి ముందు మాట్లాడినప్పుడు ఇండియా-చైనాసరిహద్దు వివాదాన్ని ప్రస్తావించారు. వీరు తమ ప్రసంగంలో వివాదానికి దారితీసేవిధంగా ఏమీచెప్పకపోయినా చైనా ఈవివాదంలో అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు.

వాణిజ్య వ్యవహారాలు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

నెం. 41412 (42262)

హైదరాబాద్, జూన్ 26

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100కిలోగాములు)

పాలాకులుబియ్యం	56-00 58-00
గుజ్జులు	59-00 62-00
19 నెంబర్లు	54-00 58-00
దొడ్డుబియ్యం	50-00 52-00
బసంగి	50-00 52-00
నానకరాములు	57-00 61-00
బంగారుతీగెలు	67-00 69-00
గొట్టెబియ్యం	45-00 49-00
కొత్తసాంబర్లు	65-00 75-00
పాతసాంబర్లు	68-00 75-00
కుసుమబియ్యం	60-00 62-00
పచ్చన్నలు	34-00 38-50
చప్టి జొన్నలు	29-00 35-00
తెల్ల జొన్నలు	41-00 49-00
పసుపు	144-00 145-00
కందులుపెద్దవి	60-00 66-00
కందులుచిన్నవి	58-00 61-00
మసుములు	70-00 74-00
సెనగలు	44-80 45-00
పెసలు	42-00 44-00
ఉలవలు	30-50 31-00
తెల్లం	100-00 113-00
మిరపకాయలు	220-00 290-00
చింతపండు	45-00 70-00
పుల్లగడ్డ	20-00 26-00
యెల్లిగడ్డ	70-00 85-00
తెల్లనువ్వులు	100-00 110-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	45-00 48-00
ఇలాతిపల్కు పెద్దది	110-00 112-00
ఇలాతిపల్కు సం॥కి	71-00 83-50
బన్సిగోధుమలు	60-00 70-00
రోజతిగోధుమలు	51-00 58-00
కందిపప్పు పెద్దది	88-00 89-00
కందిపప్పు చిన్నది	79-00 84-00
సెనగపప్పు	55-00 56-00
మినుపపప్పు	100-00 108-00
పెసరపప్పు	65-00 66-00
పల్కు-నూనె 10కిలో	18-37 18-50
కల్నిపిండి	25-75 26-00
అనుములు	
పత్తిగింజలు	87-00 89-00

వేలం అమ్మకం

మోజంజాహిమార్కెట్ వద్దగల మల్లీలు, జాంబాగ్‌లోని స్థలం ప్లాట్ వేలంలో అనేకమంది ఇతర పాటదార్లకు అవకాశం యివ్వదలచిన పరిస్థితి కలిగినందున వేలం తేదీని 29-6-68 నుండి 13-7-1968కు పొడిగించనైనది.

షా అండ్ కంపెనీ

లిబర్టీరోడ్, హుమాయున్‌నగర్,

టెలిఫోన్: 86643, హైద్రాబాద్.

యుగోస్లావియాలో ప్రజాస్వామ్య లక్షణాలు అమల్లో ఉన్నాయి — శ్రీ కె. కె. షా ప్రకటన

హైదరాబాద్, జూన్ 26

యుగోస్లావియాలో భారతదేశం [illegible] బ్రహ్మాండమైన స్నేహభావం ఉందనీ భారతప్రభుత్వ విధానాన్ని యుగోస్లావియా ప్రజలు అభినందిస్తున్నారనీ భారతజాతీయ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కె. కె. షా నిన్న [illegible]నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ అంటే కేవలం గౌరవమేకాదు, శాంతితటస్థవిధానాల ఉద్యమానికి నాయకుడుగా కూడా పరిగణింపబడుతున్నట్లు శ్రీ షా అన్నారు. యుగోస్లావియా ప్రజలు భారత రాజకీయార్థిక విధానాలను అంగీకరిస్తూ మనకు అన్నివిధాలసాయపడేందుకు ఆత్రపడుతున్నారని కూడా శ్రీ కె. కె. షా వెల్లడించారు.

నిన్న శ్రీ కె. కె. షా బెల్‌గ్రేడ్ నుండి బ్రస్సెల్స్‌కు బైలుదేరి వెళ్ళారు. ప్రయాణానికి ముందు శ్రీ షా పి. టి. ఐ. విలేకరితో ముచ్చటిస్తూ యుగోస్లావియాలో ప్రజాస్వామ్య లక్షణాలన్నీ స్పష్టంగా అమల్లో ఉన్నాయన్నారు. శ్రీ షా 15 దినాలపాటు యుగోస్లావియాలో పర్యటించారు.

యుగోస్లావియాలోని అభివృద్ధి, సంపత్తి చూస్తేయుగోస్లావియా సాధించిన అభ్యున్నతి సాధారణమైనదికాదని ఎంతో విలువైనదనీ ప్రతిఫలం ప్రోత్సాహం సామర్థ్యానికి ప్రతిఫలంలభించేదేనని ప్రతివారూ గ్రహిస్తారని శ్రీ కె. కె. షా అన్నారు.

పాఠశాలల అభివృద్ధికి పౌరుల ఉడుతాభక్తి

సిద్దిపేట పాఠశాలకు టైప్ మిషన్ విరాళం

సిద్దిపేట, జూన్ 26

సిద్దిపేట సెకండరీ పాఠశాలలో ఈనెల 22వ తేదీన స్థానిక విద్యాకమిటీ అధ్యక్షులు శ్రీ పాంపాటి మల్లేశం గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ కొత్తవాడ నాగభూషణం ఒక టైప్ మిషన్ పాఠశాలకు బహూకరించారు. "పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వానికే వదలకుండా, ఉడతాభక్తిగా నైనా పౌరులు కూడా అందు పాల్గొనవలె" [illegible] ఆయన అభిప్రాయ [illegible]

రేపే మధ్యాహ్నం 12-30 కు గొప్ప విడుదల

మీరెన్నడూ చూచి యుండరు!

నర్తకి

సునీల్ దత్ • నందా

దర్శకత్వం: నితిన్ బోస్

సంగీతం: రవి

తా॥ సువిత్ దత్, నంద, ఓంప్రకాష్, ఆగ, నానాపాల్సీకర్, ప్రభృతులు.

ఒకే పర్యాయం:

జమ్ము ఆదర్శ్ — పర్‌కండిపల్లి, హైదరాబాద్ — నేటినుండి ఉ॥ 10-30 నుండి 12-0 గం॥ మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

అజంతా — (సికింద్రాబాద్) ఆటల సమయములలో మాత్రమే అడ్వాన్సు బుకింగ్.

తెలుపు తిరుమలగిరి శుక్ర. శని. ఆదివారములు 4 ఆటలు: ఉ॥ 12-30, 3-30, 6-30, 9-30

—శ్రీ రామ్స్ విడుదల.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్

నెం: 8539/B&C తేదీ: 26-6-68.

(తిరిగి-పిలుపు) టెండర్ నోటీసు

దిగువ పేర్కొనబడిన పనులకు, మున్సిపల్ [illegible] రిజిస్టరయివున్న 1 వ తరగతి కంట్రాక్టర్ల నుండి [illegible] కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంటోన్మెంట్ స్వరూపం	కంటోన్మెంట్ పైకం (రు.)	[illegible]	[illegible]	[illegible]	టెండర్ [illegible]
1	2	3	4	5	6	7	8
1.	సికింద్రాబాద్ [illegible] రోడ్‌లో హైదరాబాద్ [illegible] పబ్లిక్ కార్పొరేషన్ [illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

Edited Printed and published by N. Narothma Reddy M.A. at Golkonda publication Ltd. at Golkonda Printingpress